## బండి సంజయ్‌కు ఆటో డ్రైవర్ల మొర



2లో...

- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని బండి హామీ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఎదుట ఆటోవాలాలు మొర పెట్టుకున్నారు.



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 05


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 25, మార్చి 2024 16 పేజీలు


## ముక్కోటి ఆలయాలకు
# జమ్మికుంట నిలయం



**మహా సుదర్శన హోమం.. నవచండీ హోమాలతో.. తన్మయత్వంలో భక్తులు**

**అధ్యాత్మిక సంపద మానవాళి మనుగడకు దిక్సూచి.. బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవ రెండోవ పుష్కర కుంభాభిషేకాల మహోత్సవాలలో భాగంగా ఆదివారం జమ్మికుంట అయ్యప్ప ఆలయంతో పాటు జమ్మికుంట పట్టణం ఆశేశంగా తరలివచ్చిన భక్తులు బ్రాహ్మణుల వేద మంత్రలతో పునితమైపోయింది. ఉదయం గోపూజ, నిత్యపూజ, ప్రతిష్ట మూలమంత్ర హోమములతో ప్రారంభమైన పూజలు ఆగమ ప్రతిష్ట నిపుణులు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, వరంగల్ వెయ్యి స్థంబాల గుడి రుద్రేశ్వర ఆలయం ప్రధాన పూజరి మణికంఠ శర్మ, గుడవర్తి శ్రీనివాస్‌శర్మల ఆధ్వర్యంలో 21మంది బ్రాహ్మణులు వేద మంత్రోశ్యరణల 360 కళశాలతో మహస్నపనము, సహస్ర కళశపూజ నిర్వహించారు.

2లో...

# హోలీ.. రంగుల కేళీ



2 లో..

## - నేడు హోలీ పౌర్ణమి వేడుకలు
## - రంగులు చల్లుకునేందుకు సిద్ధమైన యువత

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: మన జీవితం రంగుల మయం కావాలి... ఎన్నో కష్టాలు... నష్టాలు.. బాధలు, కన్నీళ్లు... ఒడిదుడుకులు ఎన్ని వచ్చినా అన్నింటిని ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే ఆ తర్వాత మన జీవితమంతా రంగుల మయం అవుతుంది... ఒక్కో రంగు ఒక్కో విషయాన్ని మనకు బోధిస్తుంది.. పండుగ నాడు చల్లుకునే రంగులు తమ జీవితాల్లో కూడా రంగుల హరివిల్లులా ఎప్పుడూ ఉండాలని అందరూ కోరుకుంటారు. అలా కోరుకుంటూ మనస్సులో ఉండే హావభావాలను రంగుల రూపుంలో చల్లుతూ తమ స్నేహితులు, బందుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునే పండుగ హోలీ... 25వ తేదీ సోమవారం నాడు హోలీ పండుగను నిర్వహించేందుకు యువతకు సమాయత్తమవుతున్నారు. రంగుల కేళీ... హోలీ సంబురాలను జరుపుకునేందుకు జిల్లా ప్రజలు సిద్దమయ్యారు.

- న్యాయం కోసం వెళ్ళిన యువకుని భార్యపై కన్ను



2లో... - వైరల్ అవుతున్న ఇబ్రహీంపట్నం ఏఎస్ఐ కారులో షికారు ఫిక్స్

# హే రాములు ఇదేందయ్యా?

ఇబ్రహీంపట్నం, మార్చి 24, ప్రభాతవార్త: న్యాయం చేయండి సారు అని స్టేషన్‌కి వెళ్ళిన ఓ వ్యక్తి భార్యను మాయ మాటలు చెప్పి ఆమెతో గత కొంత కాలంగా ప్రేమ రామాయణం కొనసాగిస్తూ ఆలుమగలు మధ్య చిచ్చు పెట్టాడు సదరు ఏఎస్ఐ వివరాల్లోకి వెళ్తే ఇబ్రహీంపట్నం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కొట్టుకున్నారు. అందులో ఒక వ్యక్తి స్టేషన్‌కి వెళ్ళి సదరు యువకుడిపై ఫిర్యాదు చేశాడు. సమగ్ర విచారణ కోసం గ్రామానికి వెళ్ళి పూర్తి సమాచారం సేకరించిన సదరు ఏఎస్ఐ పిర్యాదు చేసిన యువకుని భార్యపై కన్ను పడింది. ఆమెను లోపరుచుకొని ప్రేమ రామాయణం కొనసాగించాడు.

## సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చూపేందుకు సిద్ధమైన ముగ్గురు

- ప్రచారంలోకి దిగిన వంశీకృష్ణ, గోమాస శ్రీనివాస్, కొప్పుల ఈశ్వర్







గోదావరిఖని, ప్రభాతవార్త: మరో నెల రోజులకు జరిగే 18వ సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనడానికి రెండు రాజకీయ పార్టీలు, రాష్ట్ర స్థాయిలో ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఈ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి పోటీ పడుతున్నారు.

2 లో..

# ముక్కోటి దేవతల ఆలయాలకు జమ్మికుంట నిలయం

మొదటి పేజి తురువాయి..

అనంతరం 108 జంటలచే రాత్రి 9గంటల వరకు మహా సుదర్శనహోమం, నవచండీహోమాలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య బ్రాహ్మణులు వేద మంత్రాలు పటించి, వేలాది మంది భక్తులను తన్మయత్వంలో మునిగిపోయేలా చేసారు. సుదర్శన హోమం అనంతరం నవ చండీహోమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి దంపతులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి దంపతులు, పట్టణ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవ చండీహోమం జరుగుతున్న సమయంలో అగ్ని జ్వాలల్లో కాళిక అమ్మవారి రూపం మహోన్నతంగా రావడం, భక్తులు ఆనంద పరవశంలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ, మణికంఠ శర్మలు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం దేశానికే తలమానికమని, జాతీయ భావనలో నిత్య జనగణమన ఆలపిస్తున్న పట్టణమని, ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంటలో ముక్కోటి దేవతల ఆలయాలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలు వ్యాపార వర్గాలు చేయిచాపిన వారికి సహాకారం చేయడమే ఈ పట్టణ ప్రజలకు ఉన్న మానవత ్వమని, బ్రాహ్మణులు పట్టణ ప్రజలను కొనియాడారు. అధ్యాత్మిక సంపద, మానవాళిక మనుగడకు రేపు దిక్సూచిలా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. రెండు కోట్ల రూపాయల ప్రజా విరాళాలతో 25 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఆలయం నిత్య దీప దూప నైవేద్యాలతో జిల్లాకే తలమానికంగా నిలిచిందని వారు కొనియాడారు. సుదర్శనహోమం, నవచండీహోమములు చేయడం ఆశామాషీ కాదని, ఈ ప్రాంత ప్రజల ఆదృష్టమని, ఇక ఈ ప్రాంతం పాడి పంటలతో, విద్య బుద్దులతో రాష్ట్రానికే తలమానికంగా ఆదర్శంగా నిలుస్తుందని, వెంకటేష్ శర్మ, మనికంఠ శర్మలు ఆశీర ్వదించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ధాన్యాదివాసం చేసి, ఫల పుష్పాలు సమర్పించారు. హారతి దర్బార్ సేవ నిర్వహించి, ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, అయ్యప్ప దీక్షలో ఉన్న ఎల్లారెడ్డి గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్, గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివ గురుస్వామి, వేణు గురుస్వామి, బొల్లం తిరుపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, దాసు గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామి, పట్టణ ప్రముఖులు ముక్క శివకుమార్, గర్రెపెల్లి రాజమౌళి, ముక్కా నారయణ, బచ్చు భాస్కర్, బచ్చు వీరలింగం, కిషన్‌లతో పాటు రెండు వేల మందికి పైగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.







## బండి సంజయ్‌కు ఆటో డ్రైవర్ల మొర

మొదటి పేజి తురువాయి..

బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్‌లోని సెయింట్ జాన్స్ స్కూల్ వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆటో డ్రైవర్లను కలిశారు. వారితో కలిసి ఛాయ్ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పించడంతో తమకు గిరాకీ లేకుండా పోయిందని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం మంచిదే అని, అదే సమయంలో ఆటో డ్రైవర్లను కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఉపాధికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాపపడ్డారు. బాధపడాల్సిన అవసరం లేదని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చూపేందుకు సిద్ధమైన ముగ్గురు

మొదటి పేజి తురువాయి..

పెద్దపల్లి పార్లమెంట్ ఏర్పడిన 1962 నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 1962, 1967 రెండు సార్లు ఎంఆర్.కృష్ణా, 1971, 1977లలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకసారి, తెలంగాణ ప్రజా సమితి నుంచి ఒకసారి వి.తులసి రాం రెండుసార్లు గెలుపొందారు. ఆ తరువాత 1980లో కాంగ్రెస్ పార్టీ నుంచి కోదాటి రాజమల్లు, 1984లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గొట్టె భూపతి ఎన్నికయ్యారు. ఆ తరువాత 1989, 1991, 1996లో జి.వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వరుస విజయాలతో నిలిచారు. ఆ తరువాత 1998, 1999లో జరిగిన ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చెలిమల సుగుణ కుమారి రెండు సార్లు వరుసగా రాజకీయ కురువృద్ధులు, సీనియర్ నాయకులు కేంద్ర మంత్రి జి.వెంకటస్వామిపై విజయం సాధించారు. ఆ తరువాత 2004 ఎన్నికలలో తిరిగి జి.వెంకటస్వామి విజయం సాధించాడు. 2009లో జరిగిన ఎన్నికలలో జి.వెంకటస్వామి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని డాక్టర్ వివేక్ విజయం సాధించారు. తరువాత జరిగిన 2014, 2019 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థులు బాల్క సుమన్, బోర్లకుంట వెంకటేష్ నేత ఎన్నికయ్యారు. ప్రస్తుతం మే 13వ తేదీన జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జి.వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ, బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులుకొప్పుల ఈశ్వర్ బరిలోకి దిగారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా దాదాపు ఆరు నియోజక వర్గాలు సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్నాయి. ఈ పార్లమెంట్ నియోజక వర్గం సింగరేణి కార్మికుల ప్రాబల్యం అధికంగా ఉంటుంది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో 1594392 ఓటర్లు ఉన్నారు. ఇందులో పెద్దపల్లిలో 256640 ఓట్లు, రామగుండంలో 220464 ఓట్లు, మంథనిలో 239263 ఓట్లు, ధర్మపురిలో 229748 ఓట్లు, మంచిర్యాలలో 279390 ఓట్లు, చెన్నూరులో 193379 ఓట్లు, బెల్లంపల్లిలో 175508 ఓట్లు ఉన్నాయి. ఈ సారి జరిగే పార్లమెంట్ ఎన్నికలలో రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఈ ఎన్నికను బిజెపి దేశంలో అధికారం చేపట్టబోయే పార్టీగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉండగా, ఇక బిఆర్ఎస్ పార్టీ కూడా రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కారణంగా పార్లమెంట్ ఎన్నికలలో ఎలాగైనా గెలుపొంది తమ ఉనికిని దర్శించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఒక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక మనవడిగా ఎటు చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు వచ్చారు. ఏది ఏమైనా పెద్దపల్లి పార్లమెంట్‌లో ఈ సారి ఎన్నికలు అత్యంత ఆసక్తిగా తయారయ్యాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి శూన్యం

- బీఆర్ఎస్ హాయాంలోని కరీంనగర్ అభివృద్ధి
- నగర ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** డబుల్ ఇంజన్ సర్కారు అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, బీఆర్ఎస్ హాయాంలోనే కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ సప్తగిరి కాలనీలోని మానేరు వాకింగ్ ట్రాక్ పైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బి.వినోద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ హాయాంలోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తీసుకువచ్చిన ఘనత వినోద్‌కుమార్‌కి దక్కుతుందని వెల్లడించారు. అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొట్లాడి నిధుల తీసుకొచ్చి సత్తా ఉన్న అభ్యర్థికే ఓటేయ్యాలని అన్నారు. కరీంనగర్‌ను వైబరెంట్ సిటీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షల మేరకు కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారైతే అభివృద్ధిలో పరిగెడుతుందని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉన్న తనను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని నగర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సీనల్‌రావు, కార్పొరేటర్లు తోటరాములు, దిండిగాల మహేష్, ఐలేందర్ యాదవ్, చాడగొండ బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏవి రమణ, నాయకులు కర్ర సూర్య శేఖర్, జక్కుల నాగరాజు, సిద్ధం వేణు, బొబ్బటి శ్రీకాంత్, దూలం సంపత్ గౌడ్, రవి నాయక్ సాయి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## హోలీ... రంగుల కేళీ

మొదటి పేజి తురువాయి..

హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని కాముని దహనం, రంగులు చల్లుకోవడంతో పాటు మరింత అట్టహాసంగా వేడుకలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు... హోలీ.. హోలీ.. హోలీ.. రంగు... రంగు.. కేళీ.. అంటు హోలీ పాటలు పాడుకుంటూ సంబురంగా జరుపుకోనున్నారు. చిన్నా పెద్దా అందరూ కలిసి హోలీ వేడుకల్లో పాల్గొనేందుకు సిద్దమయ్యారు. క్యాలెండర్‌లో ఆది, సోమవారాలు హోలీ వేడుకలు ఉండటంతో కొంత మంది ఆదివారం, మరికొంత మంది సోమవారం వేడుకలు జరుపుకోనున్నారు. అదే విధంగా కాముడి దహనం చేయనున్నారు. సింగరేణి ఏరియాలో ప్రభుత్వ సెలవు సోమవారం కావడంతో హోలీ సంబురాలు జరనేన్నాయి. హోలీ పండుగలో సహజసిద్ధమైన రంగులు పూసుకొని పండుగను జరుపుకోఆలంటూ అధికారులు ఇప్పటికే పలు ఆదేశాలు చేస్తున్నారు. హోలీ వేడుకలు జరుపుకునేందుకు జిల్లా వాసులు సంసిద్దులయ్యారు. తమ కాలనీల్లో ఒక చోట అందరూ చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులేయాలని అందరూ నిర్ణయించుకొని అందుకోసం ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు కూడా తెలుస్తోంది. తమ స్నేహితులతో ఒక్కరోజు ఉల్లాసంగా,... ఉత్సాహంగా గడిపేందుకు యువత అంతా రెడీ అయ్యారు.

**పండుగ విశిష్టత...** దుల్ హేతి, దులండి..దులెండి.. అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు ఇది.. హోలీ ఉత్సవ రోజున ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ ఘనంగా జరుపుకుంటారు. ముందరోజున హిరణ్య కశ్యపుని చెల్లెలైన హోలికా అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిసానతరు. దీనిని హోలికా దహన్, లేదా చోటీహోలీ అని కూడా అంటారు. హిరణ్య కశ్యపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది. కానీ విష్ణువు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. తెలుగు రాష్ట్రాల్లో కాముడి దహనం అని అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివరలో ఫిబ్రవరి లేదా మార్చి నెలల్లో పాల్గుణమాసం పౌర్ణమి రోజున వస్తుంది. కొన్ని రోజుల తర్వాత పాల్గుణ బహుర్ఘుళ పంచమిన పండుగను ముగిస్తారు.

## హే రాములు ఇదేందయ్యా?

మొదటి పేజి తురువాయి..



ఇదే క్రమంలో సదరు మహిళతో సెల్ఫి దిగిన పిక్స్ సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తుంది. కాగా సదరు ఏఎస్ఐ గతంలో కూడా తన నివాసం ఉంటున్న ఇంటికి ఓ యువతిని తీసుకుని వస్తున్నట్లు సమాచారం విషయం తెలసుకున్న అప్పటి ఏఎస్ఐ తీరు మార్చుకోవాలని మందలించిన కూడా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం పట్ల అతని ప్రవర్తన తీరుకు నిదర్శనం. కాగా ఈ పిక్స్ సామాజిక మాధ్యమాల్లో రాకముందు ఇది పద్దతి కాదు అని అడిగిన పెద్ద మనుషుల కళ్ళ వెళ్ళ పడినట్లు తెలిసింది. ఇంకో మూడు నెలల్లో తన రిటైర్మెంట్ ఉన్నదని వదిలేయండి అని వారిని బ్రతిమాలినట్లు సమాచారం.

# రోడ్డు ప్రమాదం ఇరువురికి తీవ్రగాయాలు

### -ధర్మారం దర్గా వద్ద ప్రమాదం

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మారం గ్రామం నుంచి మర్తన్‌పేట గ్రామం వైపు బుల్లెట్ బండి పై వస్తున్న ఇద్దరి వ్యక్తులు దర్గా సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన పడడంతో చేతులకు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. అయితే గాయపడ్డ వారు మర్తన్‌పేట గ్రామానికి కాసారపు స్నేహిత్ బీటెక్ చదువుతుండగా, మరొకరు



ఇరుమల్ల మహేష్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. కాగా వీరు అతి వేగంతో వస్తుండగా, ప్రమాదం చోటు చేసుకుందా లేకా ఆ ప్రాంతంలో ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తుండగా



ఏదైనా ట్రాక్టర్ ఢీ కొట్టిందా అనే అనుమానాలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. గాయాల పాలైనా ఇద్దరిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, వైద్య సేలందిస్తున్నారు.

### ఇద్దరు దొంగల అరెస్టు..

# బంగారు అభరణాలు,రెండు సెల్ ఫోన్స్,బైక్‌స్వాదీనం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

ఫంక్షన్ హాల్స్ ను టార్గెటుగా పెట్టుకొని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లుగా ఎల్ యం డి ఎస్సై చేరాలు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ ఖాన్ పురా కు చెందిన మహ్మద్ రహీం బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గరలోని అమ్మనిష్ సెంటర్ నందు జిమ్ ట్రైనర్‌గా పనిచేయగా ఆ సెంటర్ కు ఈత నేర్చుకోవటానికి వచ్చిన 12 సంవత్సరాల చిన్న బాలునితో పరిచయం పెంచుకొని ఇద్దరూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సులువుగా సంపాదించాలనే దుర్బుద్ధితో ఫంక్షన్ హాల్స్ నందు దొంగతనాలు చేయాలని నిర్ణయించకొని,ఫంక్షన్స్ జరిగే ఫంక్షన్ హాల్స్ సమాచారాన్ని రహీం తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ మైనస్ బిన్ హది ద్వారా తెలుసుకొని ఆ ఫంక్షన్ హాల్ వద్దకు రహీం అ బాలుడు ఇద్దరు కలిసి తన ద్విచక్ర వాహనంపై చేరుకొని రహీం బయట ఉండగా,బాలుడు ఫంక్షన్ హాల్స్ లోపలికి వెళ్లి అజాగ్రత్త గాపెట్టిన వారి హ్యాండ్ బ్యాగ్‌ల నుండి బంగారాభరణరణాలు,నగదు దోచుకొని రహీంతో కలిసి బైక్ పై పారిపో యేవారు. అలా కరీంనగర్, బొమ్మకల్, అలుగునూర్,హుజురాబాద్ ఫంక్షన్ హాల్స్ నందు చోరి చేసిన బంగారు అభరణాలు, ల్యాపుటాప్ లను అమ్మటానికి శుక్రవారం వరంగల్ కు బాలుడు మైనస్ బిన్ హది బైక్ పై వెళ్లుతుండగా ఎల్ యం డీ కాలనీ ఎస్సై బి.చేరాలు తన సిబ్బందితో కలిసి వారిని పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి4 గ్రాముల బంగారు ఉంగారాలు,రెండు సెల్ ఫోన్స్,ఒక ల్యాపుటాప్ తో పాటుగా మోటర్ సైకిల్‌ను స్వాదీనం చేసుకొని నిందితులను ఇద్దరిని జైలుకు తరలించినట్లు తెలిపారు.మహ్మాద్ రహీం ను బస్టాండ్‌లో అరెస్టు చేసి తన వద్ద ఉన్న 150 గ్రాముల బంగారు అభరణాలు,రెండు సెల్ ఫోన్స్ స్వాదినం చేసుకొని అరెస్టు చేశారు.దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహారించిన ఎల్ యం డీ ఎస్సై బి.చేరాలు ,కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తిని, హెడ్ కానిస్టేబుల్ అంజనేయులు,కానిస్టేబుల్ శ్రీనివాస్,టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కరీంనగర్ సీపీ గారు ప్రత్యేకంగా అబినందించారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో నూతన కమిటి ఎన్నిక

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

వేములవాడ అర్బన్ గ్రామం చింతల్ తానా కొడుముంజా ఆర్‌అండ్‌ఆర్ కాలనీలా గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యవర్గం ఏఐటియూసి ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కుర్ర బాలయ్య అధ్యక్షులుగా, ఈసారి దేవయ్య ఉపాధ్యక్షులుగా, మేయర్క్ దుర్గయ్య ఉపాధ్యక్షులు, తాళ్ళపల్లి రామయ్య ప్రధాన కార్యదర్శి, కుడికందుల రమేష్ సహాయ కార్యదర్శి, దుంద్రపల్లి లక్ష్మినారాయణ కోశాధికారి, గంద్రపల్లి రవీందర్ జిల్లా కన్వీనర్ గా, మాన్వాడ పరమేశ్వర్ ప్రచార కార్యదర్శిగా, కాంసాని రాజనర్సు కార్యవర్గ



సభ్యులు చిట్యాల మల్లవ్వ, అలుగొండ ప్రమీల, కుర్మయ్య, కాంసాని నాగరాజు, మెరుగు రాగయ్య, పసుల ముత్తయ్య, శేఖర్, సుర్వ మండయ్య, కొదురుపాక దేవయ్య, బుర్ర దేవరాజు, నేరెళ్ళ వెంకటేశం, భోజ రామయ్య లను ఏఐటియూసి గ్రామపంచాయతీ నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, రాజ్యాంగం తెలిపిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, నేషనల్ పే స్కేల్ తెలిపిప ప్రకారంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ హెల్త్ కార్డులను, ప్రమాద భీమా సౌకర్యాలను కార్మికులకు వేతనంలో సగం వేతనాన్ని పెన్షన్ గా, రిటైర్‌మెంట్ తర్వాత ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యవర్గ ఎన్నిక ఏఐటియూసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు వేణు ల ఆధ్వర్యంలో జరిగింది.

# భారతీయ సంస్కృతిని గౌరవించాలి



**ఓదెల, ప్రభాత వార్త:**

భారతీయ సంస్కృతిని గౌరవించాలి అంటూ ఓదెల మండలం హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ జాజిరి ఆట ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజులలో గ్రామాలలో పెద్దగా ఈ ఆటలు పట్టించుకోవడం లేదని, మన ముందు తరాల వాళ్ళకి మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆటలు, పాటలు వారికి నేర్పించాలని, భారత సంస్కృతిని ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు. మన జాజిరి ఆటను మరిచిపోకూడదని ఉద్దేశ్యంతో చిన్నపిల్లలు, గ్రామ పెద్దలతో కలిసి మెలిసి జాజిరి ఆడడం జరిగిందని, మన పల్లెలో నిండు పున్నమి వేళలకు తొమ్మిది రోజులు ఆడి పాడి చివరి రోజున కామదానం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి కృష్ణస్వామి, ఈది మల్లయ్య, అమ్ముల మల్లయ్య, తోట్ల సారయ్య, మాకోటి మల్లయ్య, రాజు, అట్టపల్లి వీరస్వామి, మాకోటి ఓదెలు, గ్యారబోయిన లింగయ్య, తొట్ల శ్రీకాంత్, అట్టపల్లి మధు, గడ్డం బన్ని, మాటూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మి నారాయణ దేవాలయంలో శ్రీ మాన్ నంబి వేణు గోపాల ఆచార్య కౌశిక నేతృత్వంలో వైభవంగా జరుగుతున్న 9వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా,ఆదివారం 4వ రోజు ఉదయం పంచ హారతి,నిత్య హోమం,స్వాములను ఊయలలో ప్రతిష్టించి జరిపిన నవ కలశ స్నప్నణం,కన్నుల పండుగగా జరిగింది.ఈ దృశ్యం చూస్తుంటే భక్తులు తన్మయత్వానికి గురయ్యారు.ఆలయ నిర్వాహకులు డా.శశికుమార్,డా.వందన,కార్యక్రమాలలో ఏలోటు రాకుండా చూస్తున్నారని సామాజిక కార్యకర్త,మీడియా ప్రతినిధి,తవుటు రాంచంద్రం తెలిపారు.

# భారీగా మందు పాతరల పట్టివేత

### - నిందితుడు అరెస్ట్





**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం నసుగుల-లింగంపేట గ్రామాల మధ్య ఎలాంటి అనుమతులు లేకుండా మందు పాతరలను వ్యవసాయ బావిలో పేల్చేందుకు సిద్ధంగా ఉంచగా, చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ ఆదివారం పట్టుకున్నారు. మండలంలో విచ్చలవిడిగా జిలిటెన్ స్టిక్స్ తో ట్రాక్టర్ సంచరించడంతో పక్కా సమాచారం మేరకు చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 డీటోనేటర్లు, 16 స్లారీ కంకులు, రెండు బైండింగ్ వైర్స్ కట్టలు, ఒక డైనమో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. రామారావుపల్లెలో నివాసం ఉంటున్న వరంగల్ జిల్లాకు చెందిన మల్లయ్య తన కంప్రెషర్ ట్రాక్టర్ ద్వారా రాజిరెడ్డి వ్యవసాయ బావిలో పేలుళ్ల జరిపేందుకు సిద్ధం కాగా, పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్, మందు పాతరలను స్వాధీనం చేసుకొని మల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పరిసర ప్రాంతంలో మరిన్ని మందు పాతరలు ఉండవచ్చని డిస్టిక్ బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సనుగుల గ్రామ శివారులో అక్రమ జిలిటెన్‌స్టిక్స్ లభ్యం కావడంతో మిగతా వారు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా జిలిటెన్ స్టిక్స్ ద్వారా అక్రమ పేలుళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని అన్నారు.

# కాంగ్రెస్‌పార్టీలో చేరిన మైనార్టీ యువకులు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో 27వ వార్డు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాని,30 మంది యువత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిరాజోద్దీన్ మన్సూర్‌బాయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు నేహాల్‌బాయ్, మాజీ కౌన్సిలింగ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్నాబాయ్, జుల్పేహబాయ్ తదితర నాయకులు ఉన్నారు.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా కామ దహనం



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి స్థానిక టవర్ సర్కిల్ వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా కామ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మొదటగా ప్రత్యేకంగా కట్టెలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి కామ దహన కార్యక్రమానికి హిందూ వాహిని సభ్యులు బిజెపి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొని కామ దహనం చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్దలతో శ్రీరామ నామ భజనలతో దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు వేముల సంతోష్, ఉద్దిబర్తి సంతోష్‌చారి, అంకార్ సుధాకర్, కిశోర్‌సింగ్, వీరబత్తిని అనిల్, హిందు వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల స్వేచ్ఛ అంబేద్కర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

దేశంలోని పేద ప్రజల స్వేచ్ఛకు అంబేద్కర్ వల్లనే తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాలయ్య ఆదేశాల మేరకు భీమదేవరపల్లి రత్తయ్యరు గ్రామంలో మండల కన్వీనర్ ఎల్తూరు ప్రేమ్‌రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రకాష్ హాజరై, మాట్లాడుతూ.. పేద ప్రజలు స్వేచ్ఛగా ఈ దేశంలో మనుగడ సాగిస్తున్నారంటే కేవలం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అని కొనియాడారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 119 నియోజకవర్గాల్లో మండలంలో కమిటీలు వేస్తూ ఆదివారం రత్నగిరిలో వేయడం జరిగిందని, గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిట్టపల్లి రమేష్, ప్రనధాన కార్యదర్శిగా గడిపే నవీన్, కార్యదర్శిగా గడిపే రవీందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణిగుంట బిక్షపతి, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్, ఐలయ్య, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొరం టిప్పర్లు పట్టివేత

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

రత్నగిరి గ్రామంలో అక్రమ మొరం టిప్పర్లను వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. ఆదివారం వంగర ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం . ప్పర్లతో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్లపై టిప్పర్ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మృతి చెందిన కుటుంబాలకు బియ్యం పంపిణీ

-తాంగెళ్ల రమేష్

ఎల్కతుర్తి ప్రభాతవార్త:



ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో ఇటీవల మరణించిన జూపాక సెడ్రేక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపిన తంగళ్ళపల్లి రమేష్ అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఒక సేవకుడిగా తన కర్తవ్యం నిర్వహిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు చేయడానికి ముందంజలో ఉంటానని, నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషకరంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు దైవసహంతో పాటుగా ప్రజల యొక్క ఆశీర్వాదం ఉంటే నియోజకవర్గ స్థాయిలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కూడా ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల తిరుపతి, తాళ్ల తిరుపతి, ఉట్కూరి రవీందర్, పోగుల హైజాక్, చిలుముల వినోద్‌కుమార్, అల్లకొండ మధు, రాకేష్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

ఎస్ఐ గోదావరి రాజకుమార్

ఎల్కతుర్తి ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లోని యువతి యువకులకు, గ్రామాల ప్రజలకు ఎస్సై గోదరి రాజకుమత్ హోలి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరదాకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, ఎస్ఆరెస్పీ కెనాల్ కాల్వలో ఈతకు వెళ్లకుడదని, హోలీ పండుగ జరుపుకున్నాక సరదగా యువకులు చెరువుల్లో, కుంటల్లో, కెనాల్లో ఈతకు వెళ్లకూడదని అన్నారు. కెనాల్లో నీటి ఉదృతి ఎక్కువ ఉన్నందున కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. నీటి ప్రవాహం ఎక్కువ ఉండడం వల్ల కొట్టుకపోయే ప్రమాదం ఎక్కువ ఉందని సందర్భంగా అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు, ఒక్కపూటట తరగతులు నిర్వహించడం వలన తల్లిదండ్రులు విద్యార్థులపై నిఘా ఉంచాలని అన్నారు. ప్రజలు కెమికల్స్ రంగులతో అప్రమత్తంగా ఉండాలని, సహజ సిద్ధమైన రంగులు వాడుకోవాలని కోరారు. కెమికల్స్ కలిపిన రంగులను వాడటం వలన అనారోగ్య సమస్యలు తలెత్తి కంటి సమస్యలతో బాధపడతారని సందర్భంగా అన్నారు.

# జంగా రాఘవరెడ్డిని కలిసిన నాయకులు

ఐనవోలు,మార్చి24,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ అండ్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన జంగా రాఘవరెడ్డిని ఐనవోలు మండల రెడ్డి సంఘం నాయకులు కలిశారు. ఆదివారం జంగా రాఘవరెడ్డి ఫామ్‌హస్‌లో ఆయనను మండల రెడ్డి సంఘం అధ్యక్షులు చింతలపురి హరికృష్ణరెడ్డి, దివాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బీరం దేవేందర్‌రెడ్డి, యాదవరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.






# ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

మెటుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:-



మెటుపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను ఆదివారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

# ముగ్గురు మహిళలను ఢీకొట్టిన కారు

ఒకరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు



దేవరకొండ, మార్చి24, ప్రభాతవార్త:

దేవరకొండ పట్టణంలో ఆదివారం కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు మహిళలు తీవ్రగాయాల పాలయ్యారు. ఈ విషాదకర సంఘట డిండి రోడ్డులోని తాటికోల్ ఎక్స్ రోడ్ టిటిడి కళ్యాణమండపం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. సిఐ నరసింహులు, బందువులు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం దాసరి నెమలి తండాకు చెందిన రమావత్ మీరి (70), రమావత్ పెద్దలక్ష్మి 65, చందంపేట మండలం గన్నేరపల్లి గ్రామపంచాయితి పరిధిలోని ధర్మతండాకు బందువుల వివాహానికి వెళ్లడానికి ఇద్దరూ కలిసి బస్సులో వచ్చి ఉదయం 9.30గంటలకు తాటికోల్ ఎక్స్ రోడ్డు వద్ద దిగారు. రోడ్డు దాటి చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామపంచాయితి ధర్మతండాకు వెళ్లడానికి టిటిడి కళ్యాణమండపం ముందు బస్సు కోసం ఇద్దరు నిల్చున్నారు. హైద్రాబాద్ నుండి వైజాగ్ కాలనీ వెళ్లే టిఎస్09ఇ5451నెంబర్ గల కారును డ్రైవర్ చంద్రకాంత్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి రమావత్ మీరి, రామావత్ పెద్దలక్ష్మి, పక్కనే ఉన్న పండ్ల వ్యాపారి శారదలను కారు ఢీకొట్టడంతో రామావత్ మీరి అక్కడికక్కడే మృతి చెందింది. పెద్దలక్ష్మి, శారద ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని, యౌ-లంఎశ్మి8దశ్మిజీఎశ్మి(ఎశ్మిఎశ్మిజీఎశ్మి, ఎశియౌ-లంఎశ్మి8దశ్మిజీఎశ్మి(ఎశ్మి ఎశ్మిజీఎశ్మి, ఎశ్మిగాయాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి మనవడు రమావత్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ నరసింహులు తెలిపారు.

# ఎంపిటిసి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని దౌలత్‌నగర్ శివారు తీతామన్‌తండాలో యంపిటిసి మాలోతు కాంతమ్మ లాలు తల్లి మృతిచెందగా పలువురు నాయకులు వారిని పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి కమలాపంతులు, జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మాద్ సర్వర్, పర్వతగిరి ఎంపిటిసి మాడ్గుల రాజు, తండా నివాసి పర్కాల ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మాలోతు చందూలాల్, ఎంపిటిసి కాంతమ్మ లాలు, నాయకులు మాలోతు గోపి, జాటోతు బద్రుత, బల్లు, కోప్యా, జనార్ధన్, బీలు పాల్గొన్నారు.

# జంగాకు పలువురి శుభాకాంక్షలు

ప్రభాతవార్త-బాలసముద్రం:

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్భంగా జంగా రాఘవరెడ్డికి ఆదివారం ఫార్మ్ హౌస్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పుష్పగుచ్చాలతో, పూలతో తరళివచ్చి హర్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# సంఘం బలోపేతానికి కృషి చేస్తాం




గొల్లపల్లి,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య మండల,పట్టణ,వాసవి మాత కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో నిర్వహించిన సంఘ సమావేశంలో మండల,పట్టణ అధ్యక్షులుగా కాసం రాజశేఖర్, అనంతుల భూమయ్య,వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్‌గా బొల్లం రమేష్‌లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కటుకం బాస్కర్,చాడ వెంకటరమణ, వెలిచాల బుచ్చయ్య,ఎల్లెంకి రమేష్,ఎర్ర సంపత్, రేణికుంట రాజేశం, మహాంకాళి చంద్రశేఖర్, రంగ నరసింహాస్వామి,చిటిమల్ల సతీష్,చాద సత్తయ్య, స్వామి, శ్రీను,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త
జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కొడిమ్యాల,భీమారం

# ఎండపల్లి మండలంలో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్



్ర పోనుగోటి శ్రీనివాసరావు

## కాంగ్రెస్‌పార్టీలో చేరిక

ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని ఎండపల్లి మండలంలో గ్రామ పాత గూడురు రైతు ముద్దుబిడ్డ ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు,మాజీ వెల్గటూర్ మండల ఎంపిపి పొనుగోటి శ్రీనివాసరావు శనివారం రోజున అనుచరులతోని ధర్మపురి నియోజకవర్గ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నాయకత్వంలో సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువా కప్పి కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీప్ దాస్ మనీషా కాంగ్రెస్ పార్టీ శాలువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఆయనతో పాటుగా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి జెడ్పీటిసి కాసుగంటి రాజేంధర్‌రావు ,జగిత్యాల జిల్లా రా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, మెట్‌పల్లి జెడ్పీటిసి కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎంపిటిసి జాడి సుజాత రాజేశం, రంగు తిరుపతిగౌడ్, తాజా మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్‌యాదవ్,సీనియర్ నాయకుడు రావు సుగ్రీవరావు,జగిత్యాల జిల్లా గొర్రె కాపలా సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజుయాదవ్,వెల్గటూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు మాచర్ల రాజేంధర్ యాదవ్,గోపతి నరేష్‌తో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పిఆర్టీయు టిఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఒకరిపై మరొకరు రంగులు చల్లుకొని వేడుకలు జరుపుకున్నారు. కొంగొత్త రంగులతో కొత్త జీవితం గడపాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాక్షురాలు పి.జమున రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎ.అనిత,జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు పి.వసంత,జిల్లా ఉపాధ్యాక్షురాలు సిహెచ్ చందన,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరజ,వసంతరాణి,విద్యా దేవి,పద్మ,రచన,సునీత,రాదాలక్ష్మి తదితరులున్నారు.

# పట్టణంలో వాకింగ్ మహిళా గ్రూప్ సభ్యులచే ముందస్తు హోలీ సంబరాలు



జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త : వివేకానంద మినీ స్టేడియంలో వాకింగ్ మహిళా గ్రూప్ సభ్యులచే ఆదివారం ముందస్తుగా హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సంబరాలకి ప్రతిరోజు వాకింగ్‌కు వచ్చే మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హోలిని ఎందుకు జరుపుకుంటారో దీని విశిష్టత గురించి ఈ హోలీ సంబరాల సందర్భంగా మహిళలు మాట్లాడడం జరిగింది. మనకు ఈ వసంతకాలం స్టార్ట్ మొదలవుతుంది కాబట్టి ఇప్పుడు ప్రజలందరికీ వైరల్ ఫీవర్లు,జలుబు,దగ్గు,అవన్నీ వస్తాయని వాటిని నివారించేందుకు మన పూర్వీకులు పూర్వకాలంలో చెట్లతో తయారు చేసినటువంటి కుంకుమ,కుంకుమ పువ్వు,నిమ్మ, బిల్వపత్రాలు, గోహూపూలను ఆ ఒక ముందు రోజు రాత్రి నీటిలో మరిగించి నానబెట్టి వాటి ద్వారా వచ్చే రసాయనంతోని ఈ హోలీ జరుపుకునే వారనీ దీని వల్ల మనకు ఔషధ గుణంగా పనిచేసి ఈ వ్యాధులు రాకుండా ఉండేది. ఆ విధంగా ప్రతి పండుగని, మనకు ఈ భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పండుగ శాస్త్రీయంగా సైంటిఫిక్‌గా ప్రతిదీ మనకు కనబడుతుందని హోలీ పండుగను కూడా మన భారతదేశంలో గాక ఇతర దేశాలలో కూడా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, దేవేంధం రెడ్డి, పిప్పరి అనిత,అపర్ణ, జమున,మంజుల, లావణ్య,రాధిక,రమ,రాణి,శారద,శ్రీదేవి,సునంద, మాధురి,ప్రేమలత,సాత్విక,అమృత,పద్మ,శారద, సునీత,రాధలత,సాత్విక,శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై వెంకట్‌రావు సస్పెండ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : డిసిఆర్‌బిలో పనిచేస్తున్న ఎస్సై వెంకట్‌రావును సస్పెండ్. కొడిమ్యాల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించే సమయంలో మహిళా కానిస్టేబుల్‌తో అసభ్యంగా ప్రవర్తించినందున వచ్చిన ఆరోపణలు నేపథ్యంలో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఎస్సై వెంకట్‌రావును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1 ఐజి ఉత్తర్వులు జారీ చేశారు.

# వేమునూరు పంప్ హౌస్ నీటి విడుదల



ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ముంజంపల్లి మారేడ్‌పల్లి ఐదు గ్రామాలు కలుపుకొని శనివారం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కలిసి నీటి సమస్య వివరించగా తక్షణమే నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం వేంనూర్ పంప్‌హౌస్ నుండి పంట పొలాలకు నీటిని విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు గ్రామాల రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వెల్గటూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,ఐదు గ్రామాల రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళిగౌడ్,ముత్తునూర్ ఎంపిటిసి మంజుల,పూదరి రమేష్, బాలసాని మల్లేశంగౌడ్,లింగారెడ్డి,సురేష్,అనిల్,గండ్ర శ్రీకాంత్‌రావు, సందీప్‌రెడ్డి,గోల తిరుపతి,గుమ్ముల వెంకటేష్,గాజుల వినయ్,సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్,మన్నె జితేందర్, వెంకటస్వామి, దావుల శశి,శ్రీనివాస్, గంగాధర్, సురేష్,రూపేష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



భీమారం ,ప్రభాతవార్త : బీ వారం మండలం గోవిందరం గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యేను ఆశీర్వదించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల జెడ్పీటిసి హరిచరణ్‌రావు,మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుగు రమేష్‌రెడ్డి,భీమారం మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాక్షులు మాజీ సర్పంచ్ తోకల నర్సయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లపు శేఖర్,నర్సయ్య,ప్యాట నారాయణ,పుల్లూరు దేవయ్య,లింగయ్య,వరంధాం,వెంకటేష్,గ్రామ విడిసి సభ్యులు నరేష్,రాజేష్,సురేష్,అశోక్‌రావు,రాజు,రమేష్,పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయం పాటించాల్సిందే



## గంగం జలజ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ సామాజిక న్యాయం పాటించాల్సిందేనని రాహుల్‌గాంధీ సూచనలను ఆచరించాలని బిసి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ టికెట్ కేటాయింపుల్లో కార్పొరేషన్ చైర్మన్‌లలో,ఉన్నత పదవులలో బిసి,ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలని, సామాజిక న్యాయం పాటించాలని గంగం జలజ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా భారత్ జోడో యాత్రలో బిసి,ఎస్సీ,ఎస్టీలకు 90 శాతం రాజకీయ పదవులు దక్కాల్సిన సామాజిక న్యాయం జరగాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ రోజు మాట్లాడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. టిఆర్ఎస్‌పార్టీ సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కినందుకే కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని,చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ స్థానాల్లో బిసిలకు సగం కేటాయించాలని కాంగ్రెస్‌పార్టీకి ఆమె సూచించారు. 17 పార్లమెంట్ స్థానాల్లో 8 స్థానాలు బిసిలకు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. బిసిలను రాజకీయంగా అణచివేయాలని చూస్తే ఊరుకోమని వారు హెచ్చరించారు.

# కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలి

**- ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి**

**- కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులకు అండగా ఉంటాం**

**- డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్**

*గణపురం, మార్చి 24, ప్రభాతవార్త*





కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోటగుళ్ళ ఆలయ పోషకులు పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలిత దేవి రాజేశ్వర్ ప్రసాద్ దంపతులు అన్నారు. శివరాత్రి ఉత్సవాలు విజయవంతమైన సందర్భంగా ఆదివారం కోటగుల్లు పరిరక్షణ కమిటీతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లలితాదేవి దంపతులతో పాటు భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా ఆలయంలో తమ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్న కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని కమిటి సభ్యులందరికి తాము అండతా ఉంటామని వారన్నారు. సమావేశం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులతో పాటు డాక్టర్ కోడూర్ నవీన్ కుమార్ లను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద ముదిరాజ్‌లకు మెపా అండగా

**-నూతన వదూవరులకు పుస్తెమట్టెలు అందజేత**

**-41116 రూపాయలు అందించిన తెలంగాణ మెపా**

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మేక రమేష్-కవితల కూతురు మేక ఇందు ముదిరాజ్ ఇదేగ్రామానికి చెందిన బూమ స్వరూప భాస్కర్ దంపతుల కుమారుడు బూమ నాగరాజు నూతన వదూవరుల వివాహానికి మెపాటీజీ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ నిరుపేద ముదిరాజ్ కుటుంబాలకు మనోధైర్యం కల్పించి అండగా నిలుస్తామన్నారు. పేద ముదిరాజ్ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తామన్నారు. అనంతరం నూతన జంటకు పెళ్లి పుస్తెమట్టెలు, 41116 రూపాయలు మెపా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవిముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్‌కుమార్, గౌరవ అధ్యక్షులు డా.జగన్మోహన్, మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, పెండ్యాల యాదగిరి, దండు నర్సయ్య, దండురవి, దండురాజు, దండుకుమార్, గిన్నెస్వామి, మేక నవీన్, సింగారపు రామకృష్ణ, పిట్టల కుమారస్వామి, చొప్పరి శోభన్, గాలి సంపత్, దండు రమేష్, సౌడారపు బాలయ్య, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24 :*

మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రధాన కూడళ్లలో ఆదివారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహి ంచారు. మణుగూరు ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి వాహన పత్రాలు పరిశీలించారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వివరాలు సేకరించారు. అనంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లెప్రసీ సర్వే విజయవంతం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 24 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన లెప్రసీ సర్వే విజయవంతంగా ముగిసిందని నోడల్ పర్సన్ రాంప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ నెల 11 నుండి 24 తేదీ వరకు 14 రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింట సర్వే నిర్వహించి అనుమానిత కేసులను ఆరోగ్య కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోగికి రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్న కనుబుద్ధి దేవాను పలువురు ప్రశంసించారు. దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా కూనవరం మండలం గండికొత్తగూడెం గ్రామానికి చెందిన తెల్లం పొద్దయ్య అనే రోగికి రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతడిని ఆదుకున్నాడు. దుమ్ముగూడెం పొలిటికల్ గ్రూప్‌లో పోస్టును చూసి బీ పాజిటివ్ రక్తం కావాలని పోస్టులో రోగి బంధువులు చేసిన విజ్ఞప్తికి స్పందించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెల్లం పొద్దయ్యకు రక్తదానాన్ని చేశాడు. సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న కనుబుద్ధిదేవాను పలువురు రాజకీయ నాయకులు ప్రజలు అభినందించారు.

## ఇంటి నిర్మాణానికి ఉచిత ఇసుక రవాణా పాలసీపై హర్షం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

స్థానికంగా ఇంటి నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లకు ఉత్తర్వులు జారీ చేయడంపై భద్రాచలం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామానికి చెందిన లంకా శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అవసరాలకు పేద వాడి ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక రవాణా తీసుకెళ్ళుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని పేద వాడి ఇండ్ల నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వం ద్వారా ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## గిరిజనులు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

**- నాబార్డ్ ఆధ్వర్యంలో షార్ప్ ద్వారా పశుసంపద అందజేత**

*మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో నాబార్డ్ వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న షార్ప్ సంస్థ ద్వారా ట్రైబల్ డెవలప్ కింద గిరిజనులు ఆర్థికంగా ఎదుగాలనే లక్ష్యంతో ఎస్టీ లైన నాయకపు, కోయ, లంబాడి లకు వారి గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్స్ పూర్తి స్థాయిలో తీసుకొని వారికి ఆదివారం నాబార్డ్ ఫీల్డ్ ఆఫీసర్ దామోదర్ మరియు రవి, కమిటీ సభ్యులు ముకులోత్ రాజన్న, చీపురు రాజయ్య, సువర్ణ, మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్యగౌడ్‌ను పరామర్శించిన గౌడసంఘ నేతలు

*కార్పొరేషన్, మార్చి24, ప్రభాతవార్త:-*

హైద్రాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌లో హార్ట్‌బైపాస్ సర్జరీ చేయించుకోని వచ్చిన జిల్లా గౌడ సంఘ నాయకులు మార్కలింగయ్య గౌడ్‌ను ఆరెకోడు గ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో ఖమ్మంజిల్లా గోపాఅధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, జిల్లా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూగౌడ్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్, సిలువేరు సత్యనారాయణగౌడ్‌లు కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## హోళీ పండుగ శుభాకాంక్షలు

**-మేయర్ పునుకొల్లు నీరజ**

*కార్పొరేషన్,మార్చి24, ప్రభాతవార్త:-*

హోలీ పండుగ సందర్భంగా ఖమ్మంనగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.పండుగ విశిష్టతను తెలియజేస్తూ హోలీ పండుగను పురస్కరించుకొని కామ దహనం కార్యక్రమం జరుపుకుంటారు. హోలీ అనే రాక్షసుడిని దహనం చేసినందుకు సంబరాలు చేసుకోవడానికి మంటలు వెలిగిస్తారు. చీకటిపై-వెలుగు, చెడుపై-మంచి,దు:ఖంపై ఆనందం, సాధించిన విజయాన్ని గుర్తు చేస్తుందని అన్నారు.హోలీకి ముందు రోజు రాత్రిపలు ప్రాంతాల ప్రజలు ఈ సంప్రదాయానికి అనుగుణంగా కామదహనం చేస్తారు.వసంతోత్సవంగా జరుపుకునే రంగులపండుగ హోలి నగర ప్రజలు హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## అభివ్యక్తి వైవిధ్యమే అనల్పం సంకలన సారం

*ఖమ్మం కల్చరల్, మార్చి24,ప్రభాతవార్త:-*

ఖమ్మం టెండర్ రూట్స్‌లో ఆదివారం రాత్రి ప్రముఖ కవి న్యాయవాది శేషభట్టార్ రఘు రాసిన అనల్పం పుస్తక పరిచయలో పలువురు వక్తలు కవుల ఆత్మీయుల మద్య కవితా సంకలన పరిచయ ఆహ్లాదంగా జరిగింది.విఆర్ తూములూరి అధ్యక్షతలో జరిగిన ఈ సభకు ముఖ్య అతిధిగా వఝుల శివకుమార్ మాట్లాడుతూ శేషభట్టార్ రఘు కవిత్వ లోతులు తెలిపిన మనిషి.సమర్థత వివేచన సహృదయత ఉన్న కవి.వ్యవస్థ సమస్త సంవేదనలను స్పృశించిన వాడే కవి రఘులో వైవిధ్యమైన శిల్ప చాతుర్యం ఉన్న ప్రాచీన ఆధునిక రెండు పాయలనూ సంలీనం చేసిన విధ్వత్ కవి అని అన్నారు.కవిత్వం,కళ సమాజ ప్రయోజనం కోసం ఉండాలి అనీ మానవ సంబంధాలు కలిపి కుట్టేది కవిత్వం అని అన్నాను. విద్యావేత్త రవిమారుత్, రౌతురవి, డా.నంది గామ, నిర్మలకుమారి,షకూర్, ఫణి,మాధవి,కన్నెగంటి వెంకటయ్య, శుభాషిని.పొత్తూరి సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికులవలె పనిచేయాలి

**ఎంపిగా అవకాశం ఇవ్వండి**
**కనీస మద్దతు ధరకు చట్టభద్దత కల్పిస్తాం**
**ఓటు మీ ఐదేళ్ల భవితవ్యం కోసం వేయండి**
**ప్రజలు ఆలోచించాలి**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కార్యకర్తలు సైనికులవలే పనిచేసి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ 100 రోజుల పాలనకు ఆకర్షితులై జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో మోతె ఎంపిటిసి రొక్కం శేఖర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ దాసరి వెంకటేష్,వార్డు సభ్యులు,ముదిరాజ్,యాదవ సంఘం,కురుమ సంఘం,మున్నూరుకాపు సంఘం సభ్యులు,యువకులు,కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు మాట్లాడుతూ చెరువు మత్తడి తెగిపోయి మూడేళ్లు అయితుంది. మరమ్మత్తులు చేయించకపోవడంతో ఉపాధి కరువు అయింది.ఆదుకోవాలని జీవన్‌రెడ్డికి విన్నవించారు.మోతె గ్రామానికి ఇళ్లు మంజూరు చేయించాలి.దళితులకు ఇళ్లు కేటాయించి ఆదుకోవాలి.గొర్రె కాపరులకు భూమి కేటాయించాలి.ఉన్నత చదువులు చదివిన యువ కులకు ఉద్యోగాలు లేకపోవడం ఉపాధి కరువైంది. యువకులకు రాయితీపై స్వయం ఉపాధి పథకాలు కేటాయించాలని కోరారు.అన్ని కులాల ప్రజలు వెంట ఉంటామని ముక్తకంఠంతో జీవన్‌రెడ్డి వెంట నడుస్తామని నినాదించారు. మోతె గ్రామం నుండి భారీ మెజార్టీ అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడే ప్రతి ఒక్కరూ రైతే.దేశంలో ప్రధాన ఉత్పత్తి రంగం వ్యవసాయం.వ్యవసాయాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పార్టీపై ఉంది.ఉత్తర తెలంగాణ తాగునీరు,సాగునీరుకు అందని పరిస్థితి నుండి ఎల్ఆర్ఎస్పీతో సస్యశ్యామలం అయింది.చివరి భూములకు నీరు అందడం లేదని,బావులపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులకు భారం కాకూడదని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచితంగా విద్యుత్ ప్రవేశపెట్టారు.ఉచిత విద్యుత్ ఇస్తే కరెంటు తీగలుపై బట్టలు ఆరేసుకోవాలిని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పాలనలో మిల్లర్ల దోపిడి పెరిగిందని,మళ్లీరైతు రాజ్యం వచ్చింది.తరుగు లేకుండా ధాన్యం తూకం వేయిస్తామని అన్నారు.యూపిఎ పాలనలో వరికి రూ.450 నుండి రూ.1300 లకు 200 శాతం ధర పెంచింది.మోడీ 2014లో వరికి మద్దతు ధర క్వింటాలుకు రూ.1300 ధరను 2300 పెంచి కేవలం 70 శాతం మాత్రమే పెంచారన్నారు.దేశ సరిహద్దులో రైతులు పోరాటం చేస్తే,కనీస మద్దతు ధరకు చట్ట భద్దత కల్పించేందుకు మోడీ ఎందుకు వెనకబడుగు వేస్తున్నారని అని ప్రశ్నించారు.కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడం కాంగ్రెస్ బాధ్యత తీసుకుంటుంది. మోడీ వ్యవసాయదారుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి,పెట్టుబడి మాత్రం రెట్టింపు చేశారని విమర్శించారు.అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ బ్యారెల్ ధర 105 డాలర్లు ఉన్నప్పుడు పెట్రోల్ 70 డీజిల్ ధర 50 ఉన్నదని,ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ధర 75 ఉంటే పెట్రోల్ ధర 110 డీసిల్ 100కు పెరిగింది.ప్రపంచ శాంతి కోసం రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారు.ఎన్నికల బండ్ల రూపంలో బిజెపి పాలకులు వేల కోట్లు దండుకున్నారు.తెలంగాణ నుండి 10 లక్షల మంది గల్ఫ్‌లో ఉపాధి పొందుతున్నారు. సంవత్సరానికి విదేశి మారకద్రవ్యం 12000 కోట్లు,పదేళ్లలో 120000 కోట్లు ఖజానాకు జమ చేశారు.గల్ఫ్‌లో చనిపోతే ఒక్క రూపాయి అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.గల్ఫ్‌లో కార్మికులు ఏ కారణంతోనైన చనిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షలు అందిస్తుంది. కులవృత్తులు అభివృద్ధికి అండగా నిలుస్తుంది.అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే జీవన్‌రెడ్డిని గెలిపించుకోవాలని,ప్రతి ఒక్కరు పనిచేసి జీవన్‌రెడ్డిని గెలిపించుకోవాలని,జీవన్‌రెడ్డి గెలుపు ప్రజల గెలుపుగా భావించాలన్నారు.ఎంపిపి మహేష్ మాట్లాడుతూ బిసిలకు కేటాయించిన జగిత్యాల రూరల్ మండల పరిషత్ అధ్యక్ష పదవి,జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి బిసిలకు దక్కించింది ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.మరోసారి ఎన్నికల్లో పొరపాటు జరుగకుండా కష్టపడి పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో నినాదించారు.ఎంపిటిసి రొక్కం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్లులేని వారికి ఇళ్లు మంజురు చేయాలి.మెతె ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని గెలిపించుకుంటామని నినాదించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, జగిత్యాల రూరల్ ఎంపిపి మహేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,కాంగ్రెస్ జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షుడు గంగాధర్,జగిత్యాల రూరల్,మండల అద్యక్షుడు జున్ను రాజేంధర్,పాక్స్ వైస్ చైర్మన్ సురేంధర్,పిట్ట మల్లేశం,పిట్ట లింగారెడ్డి,సంగేపు మల్లారెడ్డి,దాసరి పోషయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న భాస్కర్

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి జాతీయ స్థాయి సామాజిక ఉద్యమనేత కోరుట్ల పట్టణానికి చ ఎందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ, అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చరల్ ఆడిటోరియంలో యూనివర్సిటీ కో-ఆర్డినేటర్, సూ ఫ్రర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో చైర్మెన్ డాక్టర్ ఆకుల రమేష్, తెలంగాణ పంచాయితీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కె.యాదవగౌడ్, డాక్టర్ ప్రతీమరాజ్ చేతుల మీదుగా పేట భాస్కర్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని, గత ముప్పై రెండు సంవత్సరాలుగా చేస్తున్న అనేక సామాజిక



ఉద్యమాలకు గుర్తింపుగా ఈ అవార్డును నా గుండె అరల్లో భద్రపర్చుకుంటానన్నారు. అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటూ ప్రజాదండోర ప్రతిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటూ తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మెన్‌గా క్రీయశీలకంగా వ్యవహరించారని, స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోషించిన తీరు తనను ప్రజల్లో చిరస్థాయిగా నిలువుతుందన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అ ప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గానూ సోషల్ సరీ వ్స్ కేటాగిరిలో ఈ డాక్టరేట్ అవార్డు రావడం జీవితంలో గొప్ప అనుభూతిని, ఆనందాన్ని నింపిందని సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## అష్టలక్ష్మీ సహిత లక్ష్మీనారాయణ స్వామికి సువర్ణ పుష్పార్చన



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీఅష్టలక్ష్మీ సహిత లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహోత్మవాల్లో భాగంగా శనివారం మూర్తి మంత్ర హవనం సువర్ణ పుష్పార్చన సము ద్రాల శ్రీరామమాచార్యుల వైదిక నిర్వాహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామ స్వామిగౌడ్-సుభద్ర దంపతులు పాల్గొని మాట్లాడుతూ బ్రహోత్సవాల్లో భాగంగా విచ్చేసిన భక్తుల కోసం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నాం భోజన రాత్రి భోజనం ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బ్రహోత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూచనాచారి, అర్చకులు శ్రీనివాసాచార్యులు, శివ కుమారాచార్యులు, మాధవాచార్యులు, శ్రీకాంతాచార్యులు, సిద్ధిక్ చౌటుకూరి అంజయ్యగౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, కోటగిరి మహేష్, గంగాధర్, పురుషోత్తం, చిలుక గంగాధర్, రంగు రమేష్, శ్రీనివాస్, సతీష్, భూమయ్య, చందు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పి పెట్రోల్ బంకును ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండల కేంద్రంలో ఆదివారం హెచ్‌పి ఆర్యన్ పెట్రోల్ బంకును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహ శోభాయాత్ర

**జూలపల్లి,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామములో ఆదివారం రోజున శ్రీ సీత రాముల ఉత్సవ విగ్రహ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో సన్నాయి. భజనలతో సీతారాముల విగ్రహాలను ఊరేగింపు చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం అకాండ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తమ్ముడవేన మల్లేష్,మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు,శాతల్ల కాంతయ్య,కామరాజు,కుంట రాజేశ్వర్‌రెడ్డి,కమటం రాజేశం,తమ్ముడవేణి మధుకర్,దిడ్డి శంకరయ్య, దిడ్డి శ్రీనివాస్,పోచంపల్లి రాజేశం,తమ్ముడవేన ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.





# పల్లెలకు అందని వైద్యం

**సిబ్బంది లేక అవస్థలు పడుతున్న రోగులు**

**రాత్రిపూట వైద్య సేవలు బంద్**

**కలెక్టర్ దృష్టా సారించాలని ప్రజల వేడుకోలు**



మానకొండూర్, ప్రభాతవార్త : మెరుగైన వైద్యసేవలు ఎనిమిదేళ్లుగా అందడం లేదు. ప్రత్యేక తెలంగాణలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయానుకుంటే నిరాశే మిగిలింది. మానకొండూర్ మండల పరిధిలోని వెల్ది(లక్ష్మీపూర్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్యంలో సాయంత్రం అయితే చాలు సిబ్బంది కొరత పేరుతో వైద్య సేవలు గత 8ఏళ్లుగా అందడం లేదు. సాయంత్రం అయ్యిందంటే చాలు ఆరోగ్య కేంద్రాన్ని సిబ్బంది మూసివేసి వెళ్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్య సేవలు అందించవలసి ఉండగా, ఉదయం నుండి సాయంత్రం వరకు ఉన్న వైద్య సిబ్బంది సేవలను నామమాత్రంగా అందిస్తున్నారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10పడకల అసుపత్రిగా, 24గంటల వైద్య సేవలను గత కొన్ని సంవతరాలుగా ప్రభుత్వం వైద్య సేవలను అందిస్తుంది. 8ఏళ్లుగా దవాఖాన్లకు వచ్చే రోగులకు సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంతో పలు గ్రామాలనుండి వచ్చే రోగులు సరైన వైద్య సేవలు అందక వెనుతిరిగి పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సమస్యలను 8ఏళ్లుగా పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వం విద్యా, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప పల్లెల్లో దాకఖానలో మెరుగైన సేవలు అందించకపోవడం విశేషం. ప్రత్యేక తెలంగాణ వచ్చిందే విద్యా, వైద్య సేవలను ప్రజలకు అందించడం కోసం అన్నారు. కరీంనగర్ జిల్లాకు అతి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ దావఖానాల్లో ఇలాంటి పరిస్థితి ఉంటే, మారుమూల గ్రామాల్లోని పల్లె దావఖానాల పరిస్థితి మరి ఎలా ఉంటుందోనన్నారు. వివరాల్లోకి వెళితే, మానకొండూర్ మండలం వెల్ది(లక్ష్మీపూర్) ప్రాథమకి ఆరోగ్య కేంద్రం పరిధిలో వెల్ది, లక్ష్మీపూర్, లింగాపూర్, జగ్గయ్యపల్లి, వేగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్, పోచంపల్లి, కెల్లెడు, దేవంపల్లి, మద్దికుంట, రంగపేట 13గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించనున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2004-05సంవత్సరంలో స్టాఫ్ నర్స్ నరసమ్మ వైద్య సేవలను అందించి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో స్టాఫ్ నర్స్ పోస్టును నియమించగా 8ఏళ్ల గడుస్తున్నప్పటికీ ఆమె స్థానంలో రాత్రివేళలో వైద్య సేవలు అందించవలసిన వైద్య సిబ్బంది కొరతతో రాత్రి వేళల్లో సేవలను నిలిపివేశారు. వేలాది రూపాయలతో తాగునీటి కోసం మినీ వాటర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసినప్పటికీ పనిచేయడం లేదు. దీంతో దవఖానకు వచ్చే రోగులకు తాగునీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అసుపత్రికి వచ్చే రోగులకు శుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది సూచించడమే తప్ప, ఆసుపత్రి మాత్రం అపరిశుభ్రతతో చెత్తాచెదారం, దుర్వాసనతో వచ్చే రోగులకు దర్శనమిస్తుంది. అంతేకాకుండా కంటి వైద్యులు వారంలో మంగళవారం, శుక్రవారం రెండురోజులు ఆసుపత్రిలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, తక్కువ ధరలో కంటి అద్దాలను కూడా అందించేవారు. గత కొన్నేళ్లుగా కంటి పరీక్షలు, వైద్యసేవలను కూడా దావఖానాలో నిలిపివేశారు.ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ పల్లెల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు గత కొన్నేళ్లుగా అందడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రివేళ వైద్య సేవలకోసం పలు గ్రామాల నుండ ఆసుపత్రికి వస్తే వైద్య సేవలు అందించవలసిన సిబ్బంది లేక వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్-1, పిహెచ్ఎన్-1, ఎస్‌హెచ్ఓ-1, సూపర్‌వైజర్-2, ఏఎన్ఎంలు-11మంది, అటెండర్-1, ఫార్మాసిస్టర్-1, వాచ్‌మెన్ మాత్రమే పనిచేస్తున్నారు. ఖాళీ పోస్టులు స్టాఫ్‌నర్స్-4, (ఎన్‌సిడి-1), హెల్త్ అసిస్టెంట్లు-3, ఎల్‌టి-1, ఏఎన్ఎం-1(దేవంపలి), ఎంఎల్‌హెచ్‌పి 4, ఖాళీగా పోస్టులు ఉన్నాయి. ఖాళీ పోస్టులను గత కొన్నేళ్లుగా ప్రభుత్వం భర్తీ చేయడంలేదు. ఆసుపత్రిలో పనిచేసిన ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లకు రెగ్యులర్ కావడంతో వారిద్దరు ఒకేసారి బదిలీపై వెళ్లారు. ఆసుపత్రిలో ఒక స్టాఫ్ నర్స్ రాత్రి వేళలో, మరో ఇద్దరు ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య సేవలు అందించవలసిన వైద్య సిబ్బంది లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు వెళ్లిపోతున్నారు. దవాఖాన సేవలు లేకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**వైద్య సేవలు అందక వెనుతిరిగి పోతున్నాం.. కొమ్మగల్ల లింగమ్మ**

వెల్ది ప్రభుత్వ దావఖానాకు వచ్చే పేద ప్రజలకు వైద్య సేవలు అందడంలేదని, దీంతో వెనుతిరిగి పోతున్నామని చేసేది ఏమీలేక ప్రైవేట్ దావఖానాలో డబ్బులు పెట్టి వైద్య పరీక్షలు చేపించుకుంటున్నామని, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, వైద్య సిబ్బందిని నియమించి మాలాంటి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అంతేకాకుండా గతంలో లాగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య సేవలను కూడా అందించాలని అధికారులను కోరుతున్నారు.

# చెరువును తలపిస్తున్న మురుగునీటి కుంట

**రాజీవ్ నగర్‌లో పడకేసిన పారిశుద్ధ్యం**

**ఈగలు, దోమలు, పందుల స్వైర విహారం**

**రోగాల బారీన పడేందుకు అవకాశాలు**

**పట్టించుకోని అధికారులు**

**భయాందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

ముస్తాబాద్, ప్రభాతవార్త: ముస్తాబాద్ మండల కేంద్రం రాజీవ్ నగర్‌లో మురుగునీటి కుంట చెరువును తలపించేలా మారింది. మురుగునీటిని తరలించేందుకు గ్రామ పంచాయతీ ప్రణాళికబద్ధంగా శాశ్వత చర్యలు చేపట్టకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌లో గల ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు పూర్తి స్థాయిలో సైడ్ డ్రైన్ లేని కారణంగా సమీపంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలోకి వచ్చి చేరుతుంది. దీంతో మురుగునీరు కుంటగా ఏర్పడి, చెరువును తలపించేలా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దుస్థితి ఇదే విధంగా కొనసాగుతుంది. దీంతో రాజీవ్ నగర్‌లో పారిశుద్ధ్యం లోపిస్తుంది. చెరువును తలపించేలా ఉన్న మురుగునీటి కుంటలో ఈగలు, దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి.



అంతేగాకుండా మురుగునీటి ద్వారా వచ్చిన చెత్తా చెదారం, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు ఇక్కడ మరింత పారిశుద్ధ్యం లోపించేందుకు దారి తీస్తున్నాయి. ఈ మురుగునీటి కుంటకు సమీపాన చుట్టూ పక్కల వందలాది నివాస గృహాలు ఉన్నాయి. పారిశుద్ధ్యం లోపించిన కారణంగా సమీప గృహాల ప్రజలు రోగాల బారీన పడేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సంవత్సరాలుగా గడుస్తున్న ఈ పరిస్థితి ఇలానే ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో సమీప నివాస గృహాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఈ మురుగునీటి కుంట మరింత వ్యాపిస్తుంది. అప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు ఇటుగా దృష్టి సారించి, రాజీవ్ నగర్‌లో పూర్తి స్థాయిలో సైడ్ డ్రైన్‌లను ఏర్పాటు చేసి, మురుగు నీటి తరలింపుకు శాశ్వత చర్యలు చేపట్టి, సమీప నివాస గృహాల ప్రజలు రోగాల భారీన పడకుండా, పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతేగాకుండా రాజీవ్ నగర్‌లోని పోతుగల్ రోడ్డులో కూడా ఇదే పరిస్థితి. సైడ్ డ్రైన్ లేని కారణంగా ఇండ్ల నుంచి వచ్చిన మురుగు నీరు రోడ్డు పక్కన నిలుస్తుంది. అంతేగాకుండా ఈ మురుగు నీరు సమీప బేడ బుడగ జంగాల కాలనీల్లోని ఇండ్ల సమీపానికి చేరుకొని ఓ కుంటలా తయారయింది. ఇక్కడ కూడా వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా మారుతుంది. మురుగు నీరు ఒకే చోట చేరి పెద్ద కుంటను తలపించేలా మారి ప్రజలకు శాపంగా మారుతుంది. దీన్ని వల్ల పారిశుద్ధ్యం లోపించి, రోగాల బారీన పడే పరిస్థితి నెలకొంది. దీనిపై అక్కడి ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ప్రమాదకరమైన మలుపులు.. ఆదమరిస్తే అంతే సంగతులు



**- రహదారులపై సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి**

**- పట్టించుకోని అధికారులు**

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : రోజు రోజుకు పెరుగుతున్న జనాభాతో పాటూ వాహనాల రద్దీ పెరగడంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువౌతుంది. దీనికి తోడు అస్తవ్యస్తమైన రహదారులు, మూల మలుపులతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో గాయపడిన వారు కొందరైతే, మరి కొందరు ప్రాణాలు కోల్పోవడంతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోతున్నాయి. వాహనాల అధిక వేగం, మూల మలుపులతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేగాకా మూల మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురౌతున్నాయి.కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామ హైవే రోడ్డుపై అధిక మూల మలుపులు ఉన్నందున తరుచు ప్రమాదాలు జరుగుతుంటాయి. కోరుట్ల నుండి మాదాపూర్, పైడిమడుగు గ్రామాల మీదుగా రాయికల్ మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారిలో మూల మలుపులు ఉండడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే మండలంలోని అయిలాపూర్ గ్రామం నుండి ధర్మారం మీదుగా మల్లాపూర్ మండలానికి వెళ్లే దారిలో, అయిలాపూర్ నుండి యూసుఫ్‌నగర్ మూల మలుపులు ఉండడంతో వాహనాదారులు అదపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో వాహన చోదకులు గాయాలపాలౌతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారుల్లోని మూల ములుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రహదారులపై గల మూల మలుపుల వద్ద రేడియంతో సూచికలు ఏర్పాటు చేస్తే వేగంగా వచ్చే వాహనదారులు వేగాన్ని అదుపు చేసుకొని వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చు. పలు గ్రామ శివారులలోని మూల మలుపుల వద్ద గతంలో పలు ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అంతేగాకా గ్రామలల్లో సైతం ఉన్న మూల మలుపుల వద్ద అధికారులు చర్యలు తీసుకోవాలి. వాహనదారులు వేగంగా రావడంతో రహదారిపై గల మూల మలుపులను గమనించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రామాల్లోని మూల మలుపులు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు, గ్రామస్థులు భయాందోళనలకు గురౌతున్నారు. ప్రమదాలు జరుగకుండా అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను స్థానికులు,వాహన చోదకులు కోరుతున్నారు.

# సౌకర్యాలు లేని పల్లె దవాఖాన

**- పట్టించుకోని అధికారులు**



చందుర్తి, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దావఖానలను నిర్మించగా, ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు.చందుర్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి 5 సబ్ సెంటర్లు ఉండగా, జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క పల్లె దావఖాన నిర్మాణానికి ప్రభుత్వం 20లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఇందులో మూడు సబ్ సెంటర్ల భవన నిర్మాణాలను పూర్తి చేశారు. మూడపల్లి, మర్రిగడ్డ, సనుగుల గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగతా బండపల్లి గ్రామంలో భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో పల్లె దావఖాన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. ఇందులో మర్రిగడ్డ గ్రామంలో నిర్మించిన పల్లె దావఖానకు విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం లేకపోవడంతో ఆసుపత్రి భవనం నిరుపయోగంగా మారింది. సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 1వ తేదీన ముగియగా, హడావిడిగా భవన నిర్మాణాలను ప్రారంభించారు. అలాగే మూడపల్లి గ్రామంలో సబ్ సెంటర్‌కు విద్యుత్ సౌకర్యం లేదు. మర్రిగడ్డ గ్రామంలో సబ్ సెంటర్‌కు విద్యుత్ సౌకర్య లేదు. మర్రిగడ్డ గ్రామంలో సబ్ సెంటర్ విద్యుత్, నీటి సౌకర్యం లేకపోవడంతో అద్దె భవనంలో ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు ప్రతివారం టీకాలతోపాటు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తారు. గ్రామాల్లో సబ్ సెంటర్లు ఉంటే మండల ఆసుపత్రికి వెళ్లకుండా ఇక్కడే సేవలు పొందే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో విద్యుత్ సౌకర్యానికి, మంచినీటి సౌకర్యానికి నిధులు కేటాయించడం లేదని మాజీ సర్పంచ్‌లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ఉప కేంద్రాల్లో విద్యుత్, నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి పల్లె దావఖానాలను అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.




# పల్లెలకు అందని వైద్యం

**సిబ్బంది లేక అవస్థలు పడుతున్న రోగులు**

**రాత్రిపూట వైద్య సేవలు బంద్**

**కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజల వేడుకోలు**



మానకొండూర్, ప్రభాతవార్త : మెరుగైన వైద్యసేవలు ఎనిమిదేళ్లుగా అందడం లేదు. ప్రత్యేక తెలంగాణలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయానుకుంటే నిరాశే మిగిలింది. మానకొండూర్ మండల పరిధిలోని వెల్ది(లక్ష్మీపూర్)ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్యంలో సాయంత్రం అయితే చాలు సిబ్బంది కొరత పేరుతో వైద్య సేవలు గత 8ఏళ్లుగా అందడం లేదు. సాయంత్రం అయ్యిందంటే చాలు ఆరోగ్య కేంద్రాన్ని సిబ్బంది మూసివేసి వెళ్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్య సేవలు అందించవలసి ఉండగా, ఉదయం నుండి సాయంత్రం వరకు ఉన్న వైద్య సిబ్బంది సేవలను నామమాత్రంగా అందిస్తున్నారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10పడకల అసుపత్రిగా, 24గంటల వైద్య సేవలను గత కొన్ని సంవతరాలుగా ప్రభుత్వం వైద్య సేవలను అందిస్తుంది. 8ఏళ్లుగా దవాఖాన్లకు వచ్చే రోగులకు సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడంతో పలు గ్రామాలనుండి వచ్చే రోగులు సరైన వైద్య సేవలు అందక వెనుతిరిగి పోతున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సమస్యలను 8ఏళ్లుగా పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వం విద్యా, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప పల్లెల్లో దాకఖానలో మెరుగైన సేవలు అందించకపోవడం విశేషం. ప్రత్యేక తెలంగాణ వచ్చిందే విద్యా, వైద్య సేవలను ప్రజలకు అందించడం కోసం అన్నారు. కరీంనగర్ జిల్లాకు అతి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ దావఖానాల్లో ఇలాంటి పరిస్థితి ఉంటే, మారుమూల గ్రామాల్లోని పల్లె దావఖానాల పరిస్థితి మరి ఎలా ఉంటుందోనన్నారు. వివరాల్లోకి వెళితే, మానకొండూర్ మండలం వెల్ది(లక్ష్మీపూర్) ప్రాథమకి ఆరోగ్య కేంద్రం పరిధిలో వెల్ది, లక్ష్మీపూర్, లింగాపూర్, జగ్గయ్యపల్లి, వేగురుపల్లి, ఊటూర్, పచ్చునూర్, పోచంపల్లి, కెల్లెడు, దేవంపల్లి, మద్దికుంట, రంగపేట 13గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించనున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2004-05సంవత్సరంలో స్టాఫ్ నర్స్ నరసమ్మ వైద్య సేవలను అందించి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో స్టాఫ్ నర్స్ పోస్టును నియమించగా 8ఏళ్ల గడుస్తున్నప్పటికీ ఆమె స్థానంలో రాత్రివేళలో వైద్య సేవలు అందించవలసిన వైద్య సిబ్బంది కొరతతో రాత్రి వేళల్లో సేవలను నిలిపివేశారు. వేలాది రూపాయలతో తాగునీటి కోసం మినీ వాటర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసినప్పటికీ పనిచేయడం లేదు. దీంతో దవఖానకు వచ్చే రోగులకు తాగునీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అసుపత్రికి వచ్చే రోగులకు శుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది సూచించడమే తప్ప, ఆసుపత్రి మాత్రం అపరిశుభ్రతతో చెత్తాచెదారం, దుర్వాసనతో వచ్చే రోగులకు దర్శనమిస్తుంది. అంతేకాకుండా కంటి వైద్యులు వారంలో మంగళవారం, శుక్రవారం రెండురోజులు ఆసుపత్రిలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, తక్కువ ధరలో కంటి అద్దాలను కూడా అందించేవారు. గత కొన్నేళ్లుగా కంటి పరీక్షలు, వైద్యసేవలను కూడా దావఖానాలో నిలిపివేశారు.ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ పల్లెల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు గత కొన్నేళ్లుగా అందడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రివేళ వైద్య సేవలకోసం పలు గ్రామాల నుండ ఆసుపత్రికి వస్తే వైద్య సేవలు అందించవలసిన సిబ్బంది లేక వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్-1, పిహెచ్ఎన్-1, ఎస్‌హెచ్ఓ-1, సూపర్‌వైజర్-2, ఏఎన్ఎంలు-11మంది, అటెండర్-1, ఫార్మాసిస్టర్-1, వాచ్‌మెన్ మాత్రమే పనిచేస్తున్నారు. ఖాళీ పోస్టులు స్టాఫ్‌నర్స్-4, (ఎన్‌సిడి-1), హెల్త్ అసిస్టెంట్లు-3, ఎల్‌టి-1, ఏఎన్ఎం-1(దేవంపలి), ఎంఎల్‌హెచ్‌పి 4, ఖాళీగా పోస్టులు ఉన్నాయి. ఖాళీ పోస్టులను గత కొన్నేళ్లుగా ప్రభుత్వం భర్తీ చేయడంలేదు. ఆసుపత్రిలో పనిచేసిన ఇద్దరు స్టాఫ్‌నర్స్ లకు రెగ్యులర్ కావడంతో వారిద్దరు ఒకేసారి బదిలీపై వెళ్లారు. ఆసుపత్రిలో ఒక స్టాఫ్ నర్స్ రాత్రి వేళలో, మరో ఇద్దరు ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య సేవలు అందించవలసిన వైద్య సిబ్బంది లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు వెళ్లిపోతున్నారు. దవాఖాన సేవలు లేకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**వైద్య సేవలు అందక వెనుతిరిగి పోతున్నాం.. కొమ్మగల్ల లింగమ్మ**

వెల్ది ప్రభుత్వ దావఖానాకు వచ్చే పేద ప్రజలకు వైద్య సేవలు అందడంలేదని, దీంతో వెనుతిరిగి పోతున్నామని చేసేది ఏమీలేక ప్రైవేట్ దావఖానాలో డబ్బులు పెట్టి వైద్య పరీక్షలు చేపించుకుంటున్నామని, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, వైద్య సిబ్బందిని నియమించి మాలాంటి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అంతేకాకుండా గతంలో లాగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య సేవలను కూడా అందించాలని అధికారులను కోరుతున్నారు.

# చెరువును తలపిస్తున్న మురుగునీటి కుంట

**రాజీవ్ నగర్‌లో పడకేసిన పారిశుద్ధ్యం**

**ఈగలు, దోమలు, పందుల స్వైర విహారం**

**రోగాల బారిన పడేందుకు అవకాశాలు**

**పట్టించుకోని అధికారులు**

**భయాందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు**



ముస్తాబాద్, ప్రభాతవార్త: ముస్తాబాద్ మండల కేంద్రం రాజీవ్ నగర్‌లో మురుగునీటి కుంట చెరువును తలపించేలా మారింది. మురుగునీటిని తరలించేందుకు గ్రామ పంచాయతీ ప్రణాళికబద్ధంగా శాశ్వత చర్యలు చేపట్టకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌లో గల ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు పూర్తి స్థాయిలో సైడ్ డ్రైన్ లేని కారణంగా సమీపంలో ఖాళీగా ఉన్న ప్రదేశంలోకి వచ్చి చేరుతుంది. దీంతో మురుగునీరు కుంటగా ఏర్పడి, చెరువును తలపించేలా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ దుస్థితి ఇదే విధంగా కొనసాగుతుంది. దీంతో రాజీవ్ నగర్‌లో పారిశుద్ధ్యం లోపిస్తుంది. చెరువును తలపించేలా ఉన్న మురుగునీటి కుంటలో ఈగలు, దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అంతేగాకుండా మురుగునీటి ద్వారా వచ్చిన చెత్తా చెదారం, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు ఇక్కడ మరింత పారిశుద్ధ్యం లోపించేందుకు దారి తీస్తున్నాయి. ఈ మురుగునీటి కుంటకు సమీపాన చుట్టూ పక్కల వందలాది నివాస గృహాలు ఉన్నాయి. పారిశుద్ధ్యం లోపించిన కారణంగా సమీప గృహాల ప్రజలు రోగాల బారిన పడేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సంవత్సరాలుగా గడుస్తున్న ఈ పరిస్థితి ఇలానే ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో సమీప నివాస గృహాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఈ మురుగునీటి కుంట మరింత వ్యాపిస్తుంది. అప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు ఇటుగా దృష్టి సారించి, రాజీవ్ నగర్‌లో పూర్తి స్థాయిలో సైడ్ డ్రైన్‌లను ఏర్పాటు చేసి, మురుగు నీటి తరలింపుకు శాశ్వత చర్యలు చేపట్టి, సమీప నివాస గృహాల ప్రజలు రోగాల భారీన పడకుండా, పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతేగాకుండా రాజీవ్ నగర్‌లోని పోతుగల్ రోడ్డులో కూడా ఇదే పరిస్థితి. సైడ్ డ్రైన్ లేని కారణంగా ఇండ్ల నుంచి వచ్చిన మురుగు నీరు రోడ్డు పక్కన నిలుస్తుంది. అంతేగాకుండా ఈ మురుగు నీరు సమీప బేడ బుడగ జంగాల కాలనీల్లోని ఇండ్ల సమీపానికి చేరుకొని ఓ కుంటలా తయారయింది. ఇక్కడ కూడా వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా మారుతుంది. మురుగు నీరు ఒకే చోట చేరి పెద్ద కుంటను తలపించేలా మారి ప్రజలకు శాపంగా మారుతుంది. దీన్ని వల్ల పారిశుద్ధ్యం లోపించి, రోగాల బారిన పడే పరిస్థితి నెలకొంది. దీనిపై అక్కడి ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ప్రమాదకరమైన మలుపులు.. ఆదమరిస్తే అంతే సంగతులు



**- రహదారులపై సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి**

**- పట్టించుకోని అధికారులు**

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : రోజు రోజుకు పెరుగుతున్న జనాభాతో పాటూ వాహనాల రద్దీ పెరగడంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువౌతుంది. దీనికి తోడు అస్తవ్యస్తమైన రహదారులు, మూల మలుపులతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో గాయపడిన వారు కొందరైతే, మరి కొందరు ప్రాణాలు కోల్పోవడంతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోతున్నాయి. వాహనాల అధిక వేగం, మూల మలుపులతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేగాకా మూల మలుపుల వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురౌతున్నాయి.కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామ హైవే రోడ్డుపై అధిక మూల మలుపులు ఉన్నందున తరుచు ప్రమాదాలు జరుగుతుంటాయి. కోరుట్ల నుండి మాదాపూర్, పైడిమడుగు గ్రామాల మీదుగా రాయికల్ మండలంలోని గ్రామాలకు వెళ్లే రహదారిలో మూల మలుపులు ఉండడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే మండలంలోని అయిలాపూర్ గ్రామం నుండి ధర్మారం మీదుగా మల్లాపూర్ మండలానికి వెళ్లే దారిలో, అయిలాపూర్ నుండి యూసుఫ్‌నగర్ మూల మలుపులు ఉండడంతో వాహనాదారులు అదపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో వాహన చోదకులు గాయాలపాలౌతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారుల్లోని మూల ములుపుల వద్ద సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రహదారులపై గల మూల మలుపుల వద్ద రేడియంతో సూచికలు ఏర్పాటు చేస్తే వేగంగా వచ్చే వాహనదారులు వేగాన్ని అదుపు చేసుకొని వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో ప్రమాదాలు జరుగకుండా నివారించవచ్చు. పలు గ్రామ శివారులలోని మూల మలుపుల వద్ద గతంలో పలు ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అంతేగాకా గ్రామలల్లో సైతం ఉన్న మూల మలుపుల వద్ద అధికారులు చర్యలు తీసుకోవాలి. వాహనదారులు వేగంగా రావడంతో రహదారిపై గల మూల మలుపులను గమనించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రామాల్లోని మూల మలుపులు ఎక్కువగా ఉండడంతో వాహనదారులు, గ్రామస్థులు భయాందోళనలకు గురౌతున్నారు. ప్రమదాలు జరుగకుండా అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను స్థానికులు,వాహన చోదకులు కోరుతున్నారు.

# సౌకర్యాలు లేని పల్లె దవాఖాన

**- పట్టించుకోని అధికారులు**



చందుర్తి, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దావఖానలను నిర్మించగా, ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు.చందుర్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి 5 సబ్ సెంటర్లు ఉండగా, జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క పల్లె దావఖాన నిర్మాణానికి ప్రభుత్వం 20లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఇందులో మూడు సబ్ సెంటర్ల భవన నిర్మాణాలను పూర్తి చేశారు. మూడపల్లి, మర్రిగడ్డ, సనుగుల గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగతా బండపల్లి గ్రామంలో భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో పల్లె దావఖాన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. ఇందులో మర్రిగడ్డ గ్రామంలో నిర్మించిన పల్లె దావఖానకు విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం లేకపోవడంతో ఆసుపత్రి భవనం నిరుపయోగంగా మారింది. సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి 1వ తేదీన ముగియగా, హడావిడిగా భవన నిర్మాణాలను ప్రారంభించారు. అలాగే మూడపల్లి గ్రామంలో సబ్ సెంటర్‌కు విద్యుత్ సౌకర్యం లేదు. మర్రిగడ్డ గ్రామంలో సబ్ సెంటర్‌కు విద్యుత్ సౌకర్య లేదు. మర్రిగడ్డ గ్రామంలో సబ్ సెంటర్ విద్యుత్, నీటి సౌకర్యం లేకపోవడంతో అద్దె భవనంలో ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు ప్రతివారం టీకాలతోపాటు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తారు. గ్రామాల్లో సబ్ సెంటర్లు ఉంటే మండల ఆసుపత్రికి వెళ్లకుండా ఇక్కడే సేవలు పొందే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో విద్యుత్ సౌకర్యానికి, మంచినీటి సౌకర్యానికి నిధులు కేటాయించడం లేదని మాజీ సర్పంచ్‌లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ఉప కేంద్రాల్లో విద్యుత్, నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి పల్లె దావఖానాలను అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు 26 ల్యాప్‌టాప్‌ల వితరణ




**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో నూజివీడు కంపెనీ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న పంటలకు విత్తనాలు అందజేసి పండించిన పంటకు గిట్టుబాటు ధరలతో రైతులతో ఒప్పందం కుదుర్చుకుని పంట దిగుబడిని కొనుగోలు చేసి రైతులకు కంపెనీ సకాలంలో అందజేసి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుంది. కంపెనీ పొందిన లాభాల నుండి కంపెనీ కొంత సామాజిక సేవా చేయాలనే ఆలోచనతో గత నాలుగు సంవత్సరాల నుండి కంపెనీ వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లలో వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాల బేతిగల్ మోడల్ స్కూల్ లో వాటర్ ఫ్రీడ్జీలను అందించినట్లు నూజీవీడు ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి తెలిపారు. ఇదిలా ఉండగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరమని, డిజిటల్ విద్య వైపు నడుస్తున్న తరుణంలో విద్యార్థులు కంప్యూటర్ విద్యలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలనే ఉద్దేశ్యంతో గత నాలుగు రోజల క్రితం నూజీవీడు కంపెనీ యాజమాన్యం ఆదేశానుసారం ఆ కంపెనీ ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి, అధికారులు గూడెపు శ్రీనివాస్ రావు, డిజిఎం సంజయ్ కులకర్ణి, జగదీష్, గ్రామ పెద్దలు, విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు అందజేయగా గ్రామస్థులు వారిని అభినందించారు.

## ఫోటోగ్రాఫర్ శ్రీధర్ కు కొవ్వొత్తులతో నివాళులు



**కమలాపూర్, ప్రభాత వార్త:**
హన్మకొండ జిల్లా కరీంనగర్ మండల కేంద్రానికి చెందిన పత్తిపాక శ్రీధర్ అనే ఫోటోగ్రాఫర్ రోడ్డు ప్రమాదంలో ఆకాల మరణం పొందారు. కమలాపూర్ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలీ వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు విడుపు ప్రతాప్, ఫోటో, వీడియో గ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డికి రాజకీయ భవిష్యత్తుని ఇచ్చిందే పొన్నం ప్రభాకర్

### డిసిసి కార్యదర్శి గసిగంటి సంపత్



మానకొండూర్, ప్రభాతవార్త : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అని, అలాంటి గొప్ప నేతపై విమర్శించే స్థాయి కౌశిక్‌రెడ్డికి లేదని డిసిసి కార్యదర్శి గసిగంటి సంపత్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఉధ్యమ నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి తప్పు చేశామని హుజురాబాద్ ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో తమకు ఓట్లు వేయకుంటే నా శవయాత్రలో పాల్గొనండి అని భార్యబిడ్డలను అడ్డుపెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తుంది కౌశిక్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయంలో మచ్చలేని నాయకుడు అన్నారు. పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోఆలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి పొన్నంకు కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కౌశిక్‌రెడ్డి నోరు ఉందికదా అని కాంగ్రెస్ నేతలపై పొన్నంపై పిచ్చి కూతలు కూస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## ఆర్‌బీఆర్ పిల్లల హాస్పిటల్ వారి సౌజన్యంతో సమ్మర్ క్రికెట్ లీగ్

### ప్రారంభించిన సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్



**చిగురుమామిడి, ప్రభాతవార్త**
ఆర్‌బీఆర్ పిల్లల హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన సమ్మర్ క్రికెట్ లీగ్ క్రీడల పోటీలను ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై బండి రాజేష్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు ఫ్రెండ్లీ వాతావరణంలో ఆడుకోవాలని, గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలని, ఎంపైర్ల తుది నిర్ణయానికి క్రీడాకారులందరూ కట్టుబడి ఉండాలని కోరారు. క్రీడా సమయంలో ఎండ వేడిమి దృష్ట్యా కనీస నిబంధనలు పాటించాలని లీగ్ నిర్వాహకులను ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఆర్ హాస్పిటల్ కట్ల శ్రావణ్‌కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బోయిని రమేష్, మాజీ వార్డు సభ్యులు పోలోజు సంతోష్, శానకొండ రవీందర్, క్రీడాకారులు బోయిని సురేష్, మైలారపు సాయికృష్ణ, పొన్నం రాజలింగం, జక్కుల మల్లేష్, కట్ల రాకేష్, బోయిని తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ప్రాజోలం స్వాధీన ఘటనతో ఎక్సైజ్ అలర్ట్

### గంభీరావుపేటలో ఎక్సైజ్ తనిఖీలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజివాడి క్రాసు రోడ్డు వద్ద పట్టుబడిన అల్ప్రాజోలం స్వాధీన సంఘటనతో సిరిసిల్ల జిల్లాలోని ఎక్సైజ్ అధికారులు అలర్ట్ అయ్యారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రాత్రి ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. పలు ఇండ్లతో పాటు, గీతా పారిశ్రామిక సహకార సొసైటీలలో సోదాలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో అల్ప్రాజోలం విక్రయిస్తున్న ముఠా పోలీసులకు పట్టుబడి రూ. 5లక్షల విలువైన అల్ప్రాజోలం పట్టుబడి ముఠాలో ఒక్కరు గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన పాపగారి రాజుగౌడ్ కావడంతో ఈ ప్రాంత ఎక్సైజ్ సిబ్బంది అలర్ట్ అయ్యారు. అతని ఇంటితో పాటు మరి కొంత మంది ఇండ్లలో ఎక్సైజ్ సీఐ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. సొసైటీలలో సోదాలు నిర్వహించారు. గతంలో సైతం మండల కేంద్రంలో కల్లులో కలిపే మత్తు రసాయన పదార్థాలు పట్టుబడిన దాఖలాలు ఉండి, మళ్లీ మండల కేంద్రానికి చెందిన వ్యక్తితో అల్ప్రాజోలం విక్రయించే ముఠా పట్టుబడడం ఎక్సైజ్ అధికారులు మండలంపై దృష్టి మళ్లించినట్లు తెలుస్తుంది. అందులో భాగంగా గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. పలు ఇండ్లతో పాటు సొసైటీలలో నిర్వహించిన తనిఖీలలో ఏలాంటి మత్తు పదార్థాలు లభించలేదని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## చెక్ డ్యాం ను పునర్ నిర్మించాలి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ - రూపునారాయణ పేట గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డ్యాం గతంలో తెగిపోయిందని, దానిని పునర్‌నిర్మాణం చేయాలని విలాసాగర్ గ్రామస్థులు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావుని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను విన్నవించారు. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో విలాసాగర్ గ్రామస్థులు ఎమ్మెల్యే విజయ రమణ రావు ని కలిసి విలాసాగర్ - రూపునారాయణ పేట గ్రామాల మధ్యలో ఉన్న చెక్ డ్యాం తెగిపోవడం జరిగిందని తెలిపారు. ఆ సంఘటన పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి చెక్ డ్యాం సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని, చెక్ డ్యాం మరమ్మత్తులు చేపిస్తామని హామీ ఇచ్చారని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ రాచపల్లి సమ్మయ్య, రాచపల్లి సాగర్, రాచపల్లి శ్రీనివాస్, వార్డు మెంబర్ గరిగంటి శ్రీధర్, మోరే శివ, రాచపల్లి కుమార్, సిరిసేటి శ్రీను, నెల్లి శ్రీను, వేల్పుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకో : మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒళ్ళు, నోరు జాగ్రత్తగా పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని జమ్మికుంట మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు ఎగ్గేటి సదానందం, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాకు ఓటు వేయకపోతే నా కుటుంబం మొత్తం సూసైడ్ చేసుకుంటామని ప్రజలను సెంటిమెంట్ రగల్చి ప్రలోభాలకు గురిచేసి గెలిచినటువంటి కౌశిక్ రెడ్డి విద్యార్థి దశ నుండి కష్టపడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎదిగినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించడం తనకు తగదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఒకసారి పోటి చేసి డబ్బులకు, పదవికి ఆశపడి పార్టీ మారినటువంటి కౌశిక్ రెడ్డి నికార్సైన తెలంగాణ ఉద్యమకారున్ని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని, కనుక కాంగ్రెస్ నాయకుల పైన ప్రభుత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి ఉండదని, రానున్న ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు సాంబశివ రెడ్డి, ఎగ్గేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కొనసాగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జీఎం దంపతులు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఆదివారం మహాపూర్ణాహుతి హోమం, పుష్కరిణిలో చక్రస్నానం, అవమృత, యాజమానులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాద గోష్టి, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మహాపూర్ణాహుతి హోమం, పుష్కరిణిలో చక్రస్నానం పూజా కార్యక్రమాల్లో ఏరియా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ మాలతి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు జగన్నాథ ఆచార్యులు, మధుసూదనాచార్యులు, భాను ప్రసాదాచార్యుల బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వార్షిక సంవత్సరంలో ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ, ఉద్యోగులకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండి సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలని జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 ఏరియా జీఎం సుధాకర్ రావు అలివేణి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, విజయ దంపతులు, డిజీఎం పర్చేజ్ హరినారాయణ, డిజీఎం ఐఈ మురళీకృష్ణ, జెఇ సివిల్ రాధాకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఆర్జీ 2 ఏరియా, ఇతర అధికారులు, ఉద్యోగులు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలోని అశేషమైన స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా మంచినీటి బావి

### - పైకప్పు లేని కారణంగా పరిస్థితి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మంచి నీటి బావి ప్రమాదకరంగా ఉంది. 1 నుంచి 5వ తరగతి వరకు సుమారు 50 మంది పైచిలుకు చిన్నారి విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల ఏర్పాటుకు ముందు నుంచి ఈ ప్రాంతంలో ఈ మంచినీటి బావి ఉంది. ఈ మంచినీటి బావి వద్ద మోటార్లు బిగించి ప్రజలకు పైప్‌లైన్ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. అయితే పాఠశాలకు ముందుగా భాగంలోనే ఈ పెద్ద మంచినీటి బావి ఉండగా, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గతంలో బావి చుట్టూ ఇనుప జాలిని ఏర్పాటు చేశారు. అయినప్పటికీ బావిపై నుంచి ఎలాంటి పైకప్పు లేని కారణంగా అనుకోని పరిస్థితుల్లో దురదృష్టవశాత్తు ఈ బావి వద్ద ప్రమాదాలు చోటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. అయితే పాఠశాల పిల్లలు ఆడుకునేందుకు కొంత



స్థలం మాత్రమే ఉండటంతో ఎప్పుడేం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. బావి చుట్టూ ఇనుప జాలి ఉన్నప్పటికీ బావిపై నుంచి పైకప్పు నిర్మాణం చేపట్టాలని చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంలో గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపడుతామని చెప్పినప్పటికీ ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దురదృష్ట వశాత్తు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకముందే బావికి పైకప్పు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పని చేస్తుంది టిబిజికెఎస్

### టిబిజికెఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థ పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమ కార్యాచరణను అమలు చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 30 మంది సభ్యులతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. చర్చల కమిటీ ప్రతినిధులు, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉంటారని వెల్లడించారు. కార్మిక సంఘం నిబంధనల మేరకు యూనియన్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కార్మిక వర్గ సంక్షేమం, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని వివరించారు. రాబోయే కాలంలో గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఏప్రిల్ మాసంలో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, ఎల్.వెంకటేష్, వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీష్, చెలుకలపల్లి శ్రీనివాస్, పల్లె సురేందర్, సర్వోత్తమ్ రెడ్డి, పులిపాక శంకర్, బొగ్గుల సాయి, ఉప్పులేటి తిరుపతి, గడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ చేసిన తీర్మాణాలను ఆయన వెల్లడించారు. సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడానికి అనుగుణంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త గనులు ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా పోరాట కార్యక్రమాలను చేపడుతారని తెలిపారు.

## వ్యక్తికి 14 రోజుల రిమాండ్



ముస్తాబాద్, ప్రభాతవార్త.

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తిని 14 రోజుల జూడిషియల్ రిమాండ్‌కు తరలించామని ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లా దులిమెట్ల మండలం మద్దురు కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను టిఎస్ 12 యుసి 4693 నెంబర్ గల టిప్పర్‌లో అక్రమంగా రవాణా చేస్తుండగా, ముస్తాబాద్ మండలం రాంరెడ్డిపల్లె గ్రామంలో ముస్తాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు అతన్ని సిరిసిల్ల న్యాయమూర్తి ముందు హాజరు పరచగా, 14 రోజుల జూడిషియల్ రిమాండ్ విధించడంతో రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరించారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్ రెడ్డి హెచ్చరించారు.

## నేడు వెంకటేశ్వర స్వామి రథోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి, ప్రధాన అర్చకులు శ్రీకాంతచార్యులు తెలిపారు. ఆలయంలో సోమవారం రథ హోమం, రథబలి, డోలోత్సవం, గ్రామ బలి కార్యక్రమం నిర్వహించినట్లు అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## వానరానికి అంత్యక్రియలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో వానరానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. విద్యుదాఘాతానికి గురైన వానరాన్ని ఆపై కోతులు దాడి చేయడంతో మృతి చెందింది. సకాలంలో పశు వైద్యులు చికిత్స చేసిన కూడా లాభం లేకపోయింది. తదనంతరం గ్రామస్తులు వానరానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్‌పల్లి మాజీ ఎంపిటిసి తిరుపతి, వెంకట్రావ్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బూడిద సమ్మయ్య, సత్యనారాయణ, చాట్ల సదానందం, శ్రవణ్, శంకర్, కొమురయ్య, నారాయణ, మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం



గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో సింగరేణి ఆర్జీ 1 సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ, బదిలీపై వెళ్తున్న సింగరేణి అధికారులకు ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై బదిలీపై వెళ్తున్న పి.నాగేశ్వర రావు, పదవీ విరమణ పొందుతున్న కె.కోటేశ్వర్ రావుకు జీఎం చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి.రాజలింగు, ప్రధాన కార్యదర్శి ఎ.రాంరెడ్డి, కోశాధికారి ఎ.రాజమొగిలి, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.స్వామి, కూర్మ శ్రీనివాస్, కె.భద్రయ్య, కొల్లూరి శ్రీనివాస్, సిహెచ్.తిరుపతి, జాని, చింతల సతీష్, కొల్లూరి విజయేందర్, సిహెచ్.కొండల్ రావు, గంగరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణాను అరికట్టండి

### జెసిబిలతో పెద్ద ఎత్తున తవ్వకాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు... అక్రమార్కులు రెచ్చి పోతున్నారు... యథేచ్ఛగా అధికారుల కళ్ళుగప్పి అక్రమంగా మట్టిని దోచుకెళ్తున్నరని, దానిని అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని పెద్దపల్లి పట్టణం శాంతి నగర్‌కు చెందిన సానికొమ్ము రాంరెడ్డి కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో జెసిబి లారీలల్లో మట్టిని తరలిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వాపోయారు. పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట, తుర్కలమద్దికుంట, భోంపల్లి, జూలపల్లి, ఎలిగేడు, మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి తదితర మండలాల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమ మట్టి దందాను అరికట్టాలని కోరారు.



# అన్ని వర్గాల సమన్వయంతో అంబేద్కర్ అశయాలు సాదిద్దాం

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త

అన్ని వర్గాల సమన్వయంతో అంబేద్కర్ అశయాలు సాదిద్దామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. అదివారం మిర్యాలగూడ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటి సభ్యులు ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలవగా ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి సభ్యులు దైద సత్యం, సూర్యనారాయణ, గౌరవ సలహాదారులు ఉబ్బపల్లి కాశయ్య, రాములు,ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ కన్వీనర్ కోట విజయ్‌కుమార్, రేవూరి ప్రతాప్, కోడిరెక్క మట్టయ్య, పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రాంనాగయ్య, సురేందర్, ఉపాధ్యక్షులు జన్నపాల శ్రీనివాస్, కొమ్మరాజు వెంకన్న, నరేష్, దైద రాజీవ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మాల సంఘాల జేఏసి అధ్వర్యంలో సిఎంకి కృతజ్ఞతలు



మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త

పెద్దపల్లి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాలను మాలలకు కేటాయించినందుకు అదివారం మాల సంఘాల జేఏసి చైర్మన్ చెరుకు రాంచందర్ అధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అధినాయకులు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతో పాటు అధ్యక్షులు మల్లిఖారునఖర్డేకు ధన్యవాదులు తెలిపారు. నియోజకవర్గస్థాయి నుండి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో మాలలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రవి తెలిపారు. మాలల భవనం కోసం హైద్రాబాద్‌నగరంలో ఐదెకరాల భూమిని కేటాయించి 20కోట్ల నిధి, భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు, లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఉన్న అంబేద్కర్ భవనాన్ని పునర్నిర్మాణం, ఎస్సీల వార్షికాదాయం రెండు లక్షల నుండి పది లక్షలకు పెంపు, ఎస్సి రిజర్వేషన్లను 20శాతానికి పెంపు తదితర 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిఎంకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నల్లాల కనకరాజు, వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్, గుడిమల్లే వినోద్, వైస్‌చైర్మన్ నాను, రాజ్‌కుమార్, కో-కన్వీనర్ ప్రభాకర్, వినోద్‌కుమార్, గ్రేటర్ చైర్మన్ సుమన్, వర్కింగ్ చైర్మన్ సత్యనారాయణ, పాలడుగు శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 24 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలి

## -పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్

వేములపల్లి ప్రభాతవార్త:



ప్రపంచ మానవాళి పాప పరిహారార్ధము నిమిత్తము సిలువలో తన ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సెంటినీర బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులతోపాటు మహిళలు, సంఘ పెద్దలు కలిసి క్రీస్తు బోధనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్, కార్యదర్శి దైద సాల్మన్ రాజ్, కోశాధికారి పుట్టల నతానియల్, కార్యవర్గ సభ్యులు పుట్టల ఇమాన్యుయల్, మాతంగి డానియల్, తీగల జాన్, స్త్రీల అధ్యక్షురాలు పుట్టల వజ్రమ్మ, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్,అసిసోయేట్ సూపరిండెంట్ బొంగర్ల సమాధాన రాజ్, స్త్రీల కార్యదర్శి పుట్టల హేమలత, యూత్ డైరెక్టర్ పుట్టల అబ్రహం, సండే స్కూల్ టీచర్లు ప్రీతి అశోక్, పుట్టల రాధిక తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీ ఎన్నిక

ఆలేరు ప్రభాతవార్త:

కొలనుపాక గౌడ ఐక్య సాధన సమితి కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భమీగోని సంతోష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా కోటగిరి సత్యం గౌడ్, ఉపాధ్యక్షులుగా భీమగోని చేతన్ గౌడ్, మడిపల్లి నర్సింలు గౌడ్, బండపల్లి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆరే పాండు గౌడ్, కోశాధికారిగా దూడల సాగర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా మిట్టపల్లి భాస్కర్ గౌడ్, మాసాపేట రాజు గౌడ్, ముఖ్య సలహాదారులుగా బైరి రమేష్ గౌడ్, దూడల భాగయ్య గౌడ్, బైరి కాలేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి వీరస్వామి గౌడ్, అరె బాలరాజు గౌడ్, అబ్బగోని సుధాకర్ గౌడ్, మాసాపేట సుభాష్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.



# చొప్పదండి వార్త



# ప్రభలతో ప్రారంభమైన గంగదేవర జాతర

గోగువారిగూడెం(మిర్యాలగూడ),మార్చి 24 ప్రభాతవార్త

యాదవుల అరాధ్యదైవమైన గంగమ్మదేవర జాతర అదివారం రాత్రి మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో వైభవంగా ప్రారంభమైంది. అదివారం జాతర ప్రారంభం సందర్భంగా యాదవులు రంగురంగుల ప్రభలు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు అలకరించి గంపలతో జాతరను ప్రారంభించారు. గజ్జెల లాగులు, భేరి డప్పు చప్పుల్లు, ఓలింగా ఓలింగా నినాదాలతో మహిళలు అమ్మవారి గంపలను అందంగా ముస్తాబు చేసి అలయానికి బారులుతీరారు. యాదవ కుల సంప్రదాయం ప్రకారం భక్తి శ్రద్దలతో నిర్వహించే జాతరకు సమీప గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రాగా అలయ కమిటి సభ్యుల అధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాడి పంటలు పిల్లా పాపలను చల్లంగా చూడాలని కోరుతూ 36 ఏండ్లుగా పండుగ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లాలో బిజెవైఎం పటిష్టతకు కృషి చేస్తా

## జిల్లా ఉపాధ్యక్షులు అజయ్

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త



బిజెవైఎం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన నేరెళ్ల అజయ్ నియామకమైయ్యారు. అదివారం జిల్లా అధ్యక్షులు రాఖీ చేతు లమీదుగా నియాకపత్రానిన అంద ుకున్న అయన మట్లాడుతూ బి జెపి పథకాలను మోదీ పాల నను యువతకు వివరించి జి ల్లాలో బిజెవైఎం పటిష్టతకు కృషి చేస్తా నన్నారు. తన నియ ామకా నికి సహకరించిన రాష్ట్ర నాయకులు నూకల నర్సింహ్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల కు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భా స్కర్‌రావు అదివారం ముందస్తు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. రం గుల పండుగ హోలీని అన్ని వర్గాల ప్రజలు స్నేహ పూర్వక వాతా వర ణంలో అనందోత్సవాల నడుమ జరు పుకో వాలని అకాంక్షించారు.

# క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలి

## -పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్

వేములపల్లి ప్రభాతవార్త:

ప్రపంచ మానవాళి పాప పరిహారార్ధము నిమిత్తము సిలువలో తన ప్రాణాలను అర్పించిన ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సెంటినీర బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రెవ డాక్టర్ స్పర్జన్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులతోపాటు మహిళలు, సంఘ పెద్దలు కలిసి క్రీస్తు బోధనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్, కార్యదర్శి దైద సాల్మన్ రాజ్, కోశాధికారి పుట్టల నతానియల్, కార్యవర్గ సభ్యులు పుట్టల ఇమాన్యుయల్, మాతంగి డానియల్, తీగల జాన్, స్త్రీల అధ్యక్షురాలు పుట్టల వజ్రమ్మ, సండే స్కూల్ సూపరింటెండెంట్ పుట్టల విజయ ప్రేమ్ కుమార్,అసిసోయేట్ సూపరిండెంట్ బొంగర్ల సమాధాన రాజ్, స్త్రీల కార్యదర్శి పుట్టల హేమలత, యూత్ డైరెక్టర్ పుట్టల అబ్రహం, సండే స్కూల్ టీచర్లు ప్రీతి అశోక్, పుట్టల రాధిక తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధాకర్‌రావుకు ప్రజాజీవితంలో ప్రత్యేకస్థానం

### ఎమ్మెల్యే హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజాజీవితంలో డాక్టర్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే టి.హరీష్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలో పూర్వ చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు సంతాపసభ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కడియంశ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్‌రావుతోఉద్యమంలో ప్రభుత్వంలో చాలారోజులు కలిసి పనిచేసిన అనుభవం ఉందన్నారు. సుధాకర్‌రావు చాలా మృదుస్వభావి అని, ఎంతో మంచి మనసున్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తులను రాజకీయాల్లో చాలా అరుదుగా చూస్తుంటామన్నారు. ఆయన తన నియోజకవర్గానికి సేవ చేయాలని నిత్యం తపన పడుతుండేవాడని, తనకోసం తక్కువగా ఆలోచించే వారన్నారు. ప్రజాజీవితంలో డాక్టర్‌గాను తనకంటూ ఒక ప్రత్యేకస్థానం సంపదించుకున్నారని, రాష్ట్రాల్లో ఎండోక్రైనాజలజీలో మొట్టమొదటి డాక్టరైన సుధాకర్‌రావు ఎంతోమంది ప్రాణాలు కాపాడారన్నారు. రాజకీయాల్లో ఉన్నా వైద్యవృత్తిని ఎప్పుడూ వదిలిపెట్టలేదన్నారు. ఆయన సేవనలు అంకితభావాన్ని గుర్తించి కేసీఆర్ ప్రత్యేక జీవో ద్వారా ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా ఆయనను నియమించారన్నారు. సుధాకర్‌రావు ఇంత త్వరగా మనకు దూరం అవుతారని అనుకోలేదని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. పాలకుర్తిలో సుధాకర్‌రావు కాంస్యవిగ్రహ ఏర్పాటుకు ఈ ప్రాంత నాయకులు కృషి చేయాలని తెలిపారు.



## అడవుల్లో మనుగడే మానవాళికి భవిష్యత్తు...

### ఆహ్లాదకరాన్ని ఇచ్చే వన్యప్రాణులను కాపాడడం అందరి బాధ్యత

### వేటగాళ్ళ బారి నుంచి వన్యప్రాణాలను కాపాడిన సెక్షన్ అధికారి, సిబ్బంది

### తీవ్రంగా గాయపడిన జింకకు వైద్యం చేసిన పశువైద్యుడు రాజు

### మేడారం అడవిలో వన్యప్రాణాలను పటిష్ట భద్రత చర్యలు

### అభినందించిన పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు





**మేడారం, ప్రభాతవార్త :**
అడవుల మనుగడే మానవాళికి భవిష్యత్తుగా మారింది. ప్రస్తుత వాతావరణం కలుషితమవుతున్న తరుణంలో వర్షాలు పడక మానవులంతా రకరకాల వ్యాధులతో పంటలు పండక ఇబ్బందులు పడుతున్నారు. అడువులే ముఖ్య ఆధారమని దోరణిగా నెలకొంది. అడవులను కాపాడితేనే వర్షాలు కురుస్తాయి. లేకపోతే వాతావరణం కలుషితమయ్యి మానవుల మనుగడ ప్రశ్నార్ధకరంగా మారుతుంది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని 9 మండలాల్లో మేడారం అడువులు ప్రతిష్టాత్మకంగా మారాయి. మిగతా మండలాలతో పోల్చుకుంటే తాడ్వాయి మండలంలోని అడవులు చెక్కు చెదరకుండా ఉన్నాయి. మండల వ్యాప్తంగా నెలకొని ఉన్న గ్రామాలలో విద్యావంతులు, మేధావులు వివిధ శాఖల ఉద్యోగులు ప్రొఫెసర్‌లు మిగతా ప్రజలకు అవగాహన కల్పించి అడవులు నరికివేయకుండా ప్రజలను చైతన్యవంతం చేయడంలో అగ్రస్థానంలో నిలిచారు. అంతేకాకుండా తాడ్వాయి నుంచి మేడారం వైపుగా ఉన్నటువంటి అడవులు చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఆహ్లాదకరాన్ని ఇస్తూ అడవుల్లో సంచరించే వన్యప్రాణులు అందాన్ని ఇస్తున్నాయి. ఇటీవల కాలంలో గొత్తి కోయలు జంతువులను వేటాడటం కోసం అడవుల్లో తిరగాడే జంతువులపై బానాలను విసరడం మొదలు పెట్టారు. విధులు నిర్వహిస్తున్న సెక్షన్ అధికారి లింగయ్య బీట్ అధికారులు బేస్ క్యాంపు సిబ్బంది దృష్టి పడింది. తాడ్వాయి సమీపంలోని సారలమ్మ గుడి వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. విధుల నిర్వహణలో భాగంగా చెక్‌పోస్టు వద్ద ఉన్న అటవీ శాఖ అధికారులకు బాణం కుచ్చుకుని ప్రాణాపాయంలో జింక పిల్ల పరుగులు తీస్తున్న క్రమంలో కనపడింది. వెంటనే వెంబడించి వాగులో పడిన జింక పిల్లను కాపాడి తాడ్వాయిలోని పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యుడు డా.రాజు కుచ్చుబాణాన్ని తొలగించి తీవ్రంగా గాయపడిన జింకపిల్లను వైద్యం చేసి కట్టుకట్టారు. ఆ వన్యప్రాణిని సెక్షన్ అధికారి లింగయ్య రేంజర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. రేంజర్ చౌకత్ అలీ వరంగల్ జూ పార్క్‌లో వేశారు. ఇలాంటి సంఘటన రెండు దఫాలుగా జరిగింది. వన్యప్రానులను వేటగాళ్ళ బారి నుంచి కాపాడేందుకు సెక్షన్ అధికారి లింగయ్య బీట్ అధికారులిద్దరూ బేస్ క్యాంపు సిబ్బంది పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. అంతేకాకుండా సమీపంలోని గొత్తికోయ గూడెంలను సందర్శించి అడవులను నరకకుండా జంతువులను వేటాడకుండా గొత్తికోయలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా గొత్తికోయలకు ఈజీఎస్ పనుల కింద రోజువారీగా ఉపాధి పనులు కల్పించే విధంగా స్థానిక ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళారు. వన్యప్రాణులను కాపాడేందుకు పలు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు, ఫారెస్టు అధికారులను అభినందించారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, సెక్షన్ అధికారి లింగయ్య, బీట్ అధికారులను ప్రశంసించారు. కానీ ఉన్నతాధికారులు మాత్రం ఈ విషయం తెలుసుకుని వన్యప్రాణులను కాపాడిన ఫారెస్టు అధికారులను సిబ్బందిని అభినందించకపోవడం ఆవేదన భరితంగా మిగిలిందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. విధుల నిర్వహణలో బాధ్యతగా పనిచేసి అడవులను వన్యప్రాణులను కాపాడేందుకు తమదైన శైలిలో పనిచేస్తున్నారు. ములుగు జిల్లాలోని మేడారం అడవులు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

## బెల్లయ్య నాయక్‌ను కలిసిన గిరిజన నాయకులు

**రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :**
గిరిజన కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన బెల్లయ్య నాయక్‌ను మండలంలోని గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బెల్లయ్యనాయక్‌ను కలిసి పుష్పగుచ్చాలు, శాలువాలతో అభినందించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు ధరావత్ కిషన్, ధరావత్ గణేష్‌నాయక్ పాల్గొన్నారు.







వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## రాజన్న క్షేత్రంను కుటుంబ సమేతంగా దర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే




**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
తెలంగాణలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నామని అన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త.**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి నిలువెత్తు బంగారం, కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలతో పాల్గొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.

## కేశిరెడ్డిపల్లిలో బీరప్ప పండగ లగ్నపత్రిక ముహూర్తం ఖరారు

**బచ్చన్నపేట, మార్చి24 ప్రభాతవార్త :**
వచ్చేనెల ఏప్రిల్ 29వ తేదీన బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఉంటుందని గ్రామ కురుమసంఘం పెద్దలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆదివారం నుంచి వచ్చేనెలలో జరిగే బీరప్ప పండుగ కోసం జల్లి కడవలతో పాలు, నీళ్ళ, నెయ్యి పోయించుట జరిగిందని, అదేవిధంగా బీరప్ప కామరతి లగ్నం నిర్వహించడంతోపాటు లగ్నపత్రిక రాయడం జరిగిందని తెలిపారు. దీనికి అందరు కురుమ సభ్యులు అంగీకరించిన తరువాతనే పెండ్లి నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలోజక్కుల పెద్దమనిషి కనకయ్య, సిమ్మ నరసింహులు, కొల్లె మల్లయ్య, జక్కుల అయ్యాలం, రాజయ్య, ఎల్లయ్య, లక్ష్మణ్, పరుశరాములు, గిరి, భీరయ్య, రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణం సమగ్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు

మంత్రి సహకారంతో ఆదర్శమున్సిపాలిటిగా తీర్చిదిద్దుతా

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి



మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణాన్ని సమగ్రాభివృద్ది చేసేవిధంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తూ మంథని మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె 'ప్రభాతవార్త' తో మాట్లాడారు. మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు రాబోయే వేసవికాలంలో నీటిఎద్దడి బారిన పడకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని గత మున్సిపల్ చైర్‌పర్సన్ మిషన్ భగీరథ ద్వారా పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యం రావటంతో గోదావరినది ద్వారా ఫిల్టర్‌బెడ్ వద్ద ఉన్న మోటర్లతో పాటు పలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మోటర్లను పక్కగ పెట్టడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా పోయాయని ప్రస్తుతం మంత్రి శ్రీధర్‌బాబు సహకారంలో మిషన్‌భగీరథతో పాటు మరో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను వేసవిలోపల చేయనున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు మరో రెండు కొత్తగా ఫాగింగ్ మిషన్లను తీసుకరావటం జరుగుతుందన్నారు. పారిశుద్య నివారణలో భాగంగా డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా పారిశుద్య సిబ్బంది ద్వారా చర్యలు తీసుకుంటమన్నారు. ప్రసుతం ఉన్న కూరగాయల మార్కెట్ ప్రజలకు పూర్తిసౌకర్యవంతంగా లేదని అన్ని వసతులతో త్వరలో నూతనంగా కూరగాయల మార్కెట్‌ను నిర్మాణం చేయటానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న డంప్‌యార్డు ద్వారా ప్రజలకు ముఖ్యంగా మాతాశిశు ఆసుపత్రిలోఉన్న పేషెంట్లకు, బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు ఇబ్బంది కరంగా ఉందని శాశ్వత డంప్‌యార్డు నిర్మాణం చేపట్టనున్నామని ఆమె తెలిపారు. మంథని మున్సిపాలిటిలోల గతంలో ఉన్న నిధులతో పాటు ఇటీవల రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మరో రూ.22కోట్లు మంజూరు చేయించారని పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆ నిధులతో అభివృద్ది కోసం ప్రణాళికా బద్దంగా ఖర్చుచేయటం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మంథని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దటం కోసం గాంధీచౌక్ నుండి అంబేద్కర్ చౌక్‌వద్దకు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు ప్రస్తుతం ప్రధాన రహదారి మద్యలో అదేవిధంగా బొక్కలవాగు కట్టపైన ఉన్న చెట్లను తొలగించి వాటిస్థానంలో పూల మొక్కలతో పాటు ఆరోగ్యకరమైన చెట్లను పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ పారిశుద్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు తడిచెత్త, పొడిచెత్తాను తొలగించటం జరుగుతుందని ప్రతి వార్డులోని వీధిదీపాలను ఆధునీకరిస్తామన్నారు. అదేవిధంగా మంథని పట్టణ సరిహద్దులవద్ద స్వాగత తోరణాలు ఏర్పాటు చేసేవిధంగా చూస్తామని ప్రధాన చెరువు కట్టలపైన ప్రస్తుతం అస్తవ్యస్థంగా నిర్మాణ పనులు చేశారని చెరువు కట్టలపై సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు ప్రజలకు అనుకూలంగా ఉండేవిదంగా వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు చేపట్టుతామన్నారు. మంథని పట్టణ అభివృద్దిలో ప్రతి ఒక్కరు తమకు సహకార మందించాలని అదేవిధంగా మున్సిపల్ అభివృద్ది కోసం మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌ల సలహాలు సూచనలను ఎప్పటికప్పుడు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. రాబోయే సంవత్సర కాలంలో మంథని మున్సిపాలిటిని అభివృద్దిలో పరుగులు పెట్టించే విధంగా తాము ప్రణాళికలను తయారు చేస్తున్నామన్నారు.

# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## బిట్టుపల్లి పంచాయితీ కార్యదర్శిపై విచారణ

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని బిట్టుపల్లి గ్రామపంచాయితీ కార్యదర్శి బాగ్యలక్ష్మిపైన గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయటంతో కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఎంపిడీవో శ్రీనివాస్ విచారణ జరిపారు. కార్యదర్శిపైన ఫిర్యాదుచేసిన వారి నుండి విచారణఅధికారి వివరాలు సేకరించారు ఈ సందర్బంగా ఫిర్యాదు దారులు మాట్లాడుతూ డెత్‌సర్టిఫికెట్ కోసం అనేక ఇబ్బందులు పెడుతున్నారని బ్రిక్స్ పర్మిషన్ కోసం డబ్బులు తీసుకుని ఇంతవరకు పర్మిషన్ ఇవ్వలేదని వారు తెలిపారు. కాగా ఎంపిడీవో విచారణ జరిపి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుక



మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని బిట్టుపల్లి గ్రామపంచాయితీలో ఆదివారం స్థానిక సియోను ప్రార్ధనా మందిరం ఆద్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకను నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలో మట్టలను పట్టుకుని ప్రత్యేక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్బంగా యేసుక్రీస్తు సిలువ మరణం గురించి పాస్టర్ గద్దల రాజేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సదానందం, వెంకటేష్, శంకర్, తరుణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డులో ఏలాంటి తాగునీటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్ ప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారనే సమాచారంతో అక్కడి వాటర్‌ట్యాంక్ పైపులైన్లను పరిశీలించారు. వెంటనే మిషన్‌భగీరథ ఏఇ తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ శ్రీరాంనగర్ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పైప్‌లైన్ కొంత చెడిపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని అవసరమైన చోట్లలో కొత్త పైపులైన్ వేయిస్తామన్నారు. కాగా శ్రీరాంనగర్ ప్రజలు తమసమస్యను చెప్పిన వెంటనే చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి వచ్చి సమస్యను పరిష్కరించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, స్థానిక కౌన్సిలర్ నక్క నాగే ంద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## హవాయి కార్చిచ్చు మృతులకు ప్రగాడ సంతాపం

- రైతు నాయకుడు పురుషోత్తంరెడ్డి



మంథని - ప్రభాతవార్త

ఆమెరికా దేశంలో ఇటీవల హవాయి ప్రాంతంలో జరిగిన కార్చిచ్చు ప్రమాదంలో మరణించిన మృతులకు మంథని ప్రాంత రైతు నాయకుడు మూల పురుషోత్తంరెడ్డి ఆదివారం నివాళులు అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మూల పురుషోత్తం రెడ్డి ప్రమాదస్థలికి వెళ్లి మృతిచెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టమని ఈ కార్చిచ్చు సంఘటనలో మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయన కోరారు.

# రైతులను విస్మరించిన ప్రభుత్వం

హామీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చిన ఎమ్మెల్యే హరీష్‌రావు

**దేవరుప్పుల, మార్చి24 ప్రభాతవార్త :** రైతులను తక్షణమే ఆదుకునే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా గ్రామ పరిధిలోని ఎండిన వరిపంటలను పరిశీలించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. రైతాంగానికి సాగునీరు అందించాలని, రాజకీయాలు కాకుండా రైతు ప్రయోజనాలపై దృష్టిసారించాలని కోరారు. దేవాదుల వల్ల నీరు తీసుకవచ్చి రైతులకు మేలు చేసే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, అధికారం రాకముందు రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారం వచ్చాక రైతన్నలకు మొండిచేయి చూపించారని, కాలువలు రాకపోవడంతో వలన నీళ్లు లేక కొత్తబోర్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వేసిన బోర్లు కూడా పడక రైతులు అప్పులపాలయ్యామని, రైతుబంధు కూడా పడడం లేదని రైతులు మొరపెట్టుకుంటున్నారని దీంతో రైతులపైన ఆర్థికభారం పడుతుందన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరిపాలనలో సాగునీరు పుష్కలంగా అందిందని, పంటలు సమృద్దిగా పండించామని, ఆరుగాలం శ్రమించి వరిపంట సాగుచేస్తున్న అన్నదాతల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పండించిన పంటకు బోనస్ కింద ఎకరానికి రూ.500 చెల్లించాలని, ఎండిన పంటకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. ఆందోళనలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించకుంటే పోరాటానికి సిద్ధమవుతామన్నారు. సచివాలయం ముట్టడికి కూడా బీఆర్ఎస్‌పార్టీ సిద్దంగా రైతుల పక్షాన ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, దయాకర్‌గౌడ్, ఏల సోమసుందర్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- ఎల్‌ఓసి అందజేత

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మొండయ్య చేతికి ఆపరేషన్ కోసం నీమ్స్ ఆసుపత్రిలో చేరటంతో ఆయన సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబును కోరగా ఆయనకు శనివారం రూ. 1.30లక్షల ఎల్‌ఓసి అందించారు. ఈ సందర్బంగా తమకు అండగా నిలబడిన మంత్రి శ్రీధర్‌బాబుకు మొండయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ప్రారంభించిన ఆర్డీవో

మంథని - ప్రభాతవార్త

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్డీవో కార్యాలయానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చటానికి శనివారం కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఆర్డీవో హనుమానాయక్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు దూరం

-నియంతృత్వ పాలనకు ప్రజలకు చరమగీతం పాడారు
-ప్రజలు నచ్చే పాలనను అందిస్తాం
-గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటా
-ఓడిపోయిన వారు నియోజకవర్గం నుంచి పారిపోయారు
-ప్రజా సేవకోసమే రాజకీయంలోకి వచ్చా
-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోనరావుపేట,ప్రభాతవార్త:

ప్రజల కష్టాలు కేవలం కాంగ్రెస్ పార్టీ పాలనలోనే దూరమవుతాయని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో వీరబోయిన తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో యాదవ కులస్తులు, బీఆర్ఎస్ నాయకులు 200 మంది ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవా చేసేందుకు వచ్చిన తనకు ప్రజలు ఇచ్చే తీర్పును ప్రతి ఎన్నికల్లో గౌరవించాని అన్నారు. అయిన ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సేవ చేసుకుంటూ ఇక్కడి వరకు వచ్చానని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోకి చుట్టపు చూపుగా వచ్చిన నాయకులు ఇప్పుడు ప్రజల మధ్య ఒక్కరూ కూడా లేరని, వారంతా ఇక్కడి నుంచి పారిపోయారని అన్నారు. అందుకే మీ మనిషిగా వచ్చానని, ప్రతి సారి ప్రజల మధ్య ఉండే తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరితే, ప్రజలు ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపారని అన్నారు. అయినప్పటికి ప్రజలతోనే ఉంటా, ప్రజలకు సేవచేసుకోవడంతో పాటు వారి నమ్మకాన్ని పూర్తిగా నిలబెడతమన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారితో పాత కార్యకర్తలకు,నాయకులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాను బాధ్యత తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారందరికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడుస్తుండగా, ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద మరింతా విశ్వాసం చూపుతున్నారని అన్నారు. అదేవిధంగా మిగితా పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరేందుకు ముందుకు వస్తున్నారని, వారిని కూడా త్వరలోనే పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అందరి సహకారంతోనే రానున్న కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థినిక భారీ మెజార్టీతో గెలిపించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇన్నాళ్లు పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలు,నాయకులను ఎంపీ ఎన్నికలు ముగిసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికి గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం యాదవ సంఘం సభ్యులు ఆది శ్రీనివాస్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. పార్టీలోకి చేరిన యాదవ సంఘం నాయకులు వీరబోయిన తిరుపతియాదవ్, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ నీరంజన్‌రావు, నాయకులు తాళ్లపల్లి ముత్తయ్యగౌడ్‌తో పాటు 200 మందికి పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు బొలగం కమలాకర్, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణీ, గోపాల్,రషీద్, తాళ్లపల్లి ప్రభాకర్,బొర్ర రవీందర్,నాగండ్ల భూమేష్,నాయిని ప్రభాకర్‌రెడ్డి, గణేష్, ఎల్లయ్యయాదవ్, బోయిన దేవరాజు,దేవరాజు,రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన విద్యార్థుల ఆట పాట



మెటుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:-

మెటుపల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలోని మత్స్యశ్రీ విద్యమందిర్ పాఠశాల 21వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సమాజంలో తల్లి తండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకరావాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దడంలో మాత్స్య శ్రీ విద్యా మందిర్ పాఠశాల యాజమాన్యం పాత్ర ఎంతో గొప్పదన్నారు. విద్యార్థులు వేసిన నాటికలు, నృత్యాలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాపెల్లి శ్రీనివాస్, బీజేపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్‌పాల్ రెడ్డి, నాయకులు బద్దం రాజేష్, భోగ గంగాదర్, పుల్ల జగన్, పిడుగు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మెటుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:-

మెటుపల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామానికి చెందిన చిలివేరి రాజమల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా....ఆయన కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం 5వేల రూపాయలను వేలు జిల్లా గౌడ సంగం అధ్యక్షుడు డా॥చంద్రశేఖర్ గౌడ్ మృతుని కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా రాజమల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం సెక్రటరీ సత్యనారాయణ గౌడ్, మెటుపల్లి మండల అధ్యక్షులు మారుతి గౌడ్, కోరుట్ల మండల గౌడ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పుధరి సుధాకర్ గౌడ్, ఏపూరి శ్రీనివాస్ గౌడ్, పుదారి శ్యాంగౌడ్, కుంట రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల జిల్లా అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు అల్లాడి శ్రీనివాస్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్యవైశ్య అభ్యున్నతికి వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు పై జిల్లా అర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేశారు.అర్యవైశ్య నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఉన్నత చదువులకు విదేశీ విద్యకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పబ్బ నాగరాజు, సంఘం అధ్యక్షుడు కటకం సత్తయ్య, కోశాధికారి శేఖర్, రామచంద్రం, నగేశం, మధు, రంగ కిషన్, వేణు గోపాల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ కిసాన్‌నగర్‌లోని అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్ మెదిటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా 3వ డివిజన్ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ముందుగా వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి పూజ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి గురించి తెలియచేయాలని, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, ఘన విజయాలను సాధించాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## వయోవృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టంపై సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులకు,వివిధ యువజన,విద్యార్థి జెఎసి ప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో సీనియర్ సిటిజెన్స్‌కు విశిష్ట సేవలందిస్తున్న కోరుట్ల డివిజన్ సీనియర్ సిటిజెన్స్ అ ధ్యక్షుడు పబ్బా శివానందం,విశిష్ట రక్త సంధాన కర్త కటుకం గణేష్‌లను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హరి అశోక్‌కుమార్ సంఘ ప్రతినిధులు పట్టు శాలువాలతో,టాస్కా అవార్డులతో ఘనంగా సన్మానించారు.అనంతరం నిరాదరణకు గురవుతున్న వయోధికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కొందరు కొడుకులు,కోడళ్లకు హరి అశోక్‌కుమార్,కౌన్సిలింగ్ అధికారి వి.హన్మంత్‌రెడ్డిలు కౌన్సిలింగ్ ఇచ్చారు.సీనియర్ సిటిజెన్స్‌కు అండగా ఉంటూ ఆర్డీవోలకు ఫిర్యాదులు అందజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న సీనియర్ సిటిజెన్స్ సంఘాల జిల్లా,డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులైన 26 మందిని టాస్కా మెమెంటోలు అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,సంయుక్త కార్యదర్శులు రాజ్‌గోపాల్‌చారి,దిండిగాల విఠల్,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రామ్‌మోహన్,లక్ష్మి నారాయణ,సైఫోద్దీన్,మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌదాల కమలాకర్,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్,కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,విద్యార్థి జెఎసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి,జిల్లా బిసి యువజన జెఎసి జిల్లా అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్,జిల్లా,డివిజన్,మండల,గ్రామాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్‌ను కలిసిన ముదిరాజ్ కులస్తులు



కోనరావుపేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌ను జిల్లా ముదిరాజ్ కులస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన జిల్లా మత్స్యశాఖ ఛైర్మన్ చొప్పరి రామచంద్రం, వైస్ ఛైర్మన్ అంబటి శేఖర్, డైరెక్టర్లు దేవయ్య,వర్శరాములు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రణవేని లక్ష్మణ్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి వెంట కోనరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి శ్రీనివాస్, సిరిసిల్ల సంఘం అధ్యక్షుడు కీసరి నాగరాజు,ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు దండు శ్రీనివాస్‌తో పాటు జిల్లా నాయకులు బొజ్జ కనకయ్య, చొక్కాల రాము, బాలరాజు, సత్యనారాయణలతో పాటు తదితరులు ఉన్నారు.

# వైభవంగా యోగా నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం

- భక్తులతో నిండిపోయిన కోనేరు





**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మరో ప్రధాన ఘట్టమైన శ్రీయోగ నరసింహస్వామి తెప్పోత్సవం,డోలోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ఉదయం వేళలో అర్చకులు,వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేళలో దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై శ్రీయోగ నరసింహుడి ఉత్సవ మూర్తులను ఆశీనులను చేశారు. అనంతరం పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలునిర్వహించారు. తదుపరి మంగళ వాయిద్యాలతో స్వామివారిని కోనేరు వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. తెప్పోత్సవంలో భాగంగా స్వామివారి కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా అంతకుముందే వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం కోనేరులోకి చేరుకోగా, కోనేరు ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది. కోనేరులో స్వామివారు ప్రదక్షణ చేస్తుండగా భక్తులు కోనేరు మెట్లపై స్వామివారి వెంట ప్రదక్షిణలు చేస్తూ స్వామివారిపై బుకా గులాలు, చల్లుతూ దర్శనం చేసుకున్నారు. డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరు పైన గల మండపంలో ఏర్పాటు చేసిన ఊయలపై ఆశీనులను చేశారు. అనంతరం అర్చకులు, వేద పండితులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా క్యాలైన్ల ద్వారా భక్తులు మండపం పైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇట్టి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పి రఘుచందర్, ఆధ్వర్యంలో స్థానిక సిఐ రామ్ నర్సింహారెడ్డి, వివిధ మండలాల ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ లక్ష్మి నరసింహసింహా స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న బండి సంజయ్



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఆదివారం కొడిమ్యాల మండలం నల్లగొండ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హోలీని పర్యావరహితంగా జరుపుకోండి

- సింగరేణీయులకు సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరాం హోలీ శుభాకాంక్షలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రంగుల పండుగ హోలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్.బలరాం అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు, పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

# దాడులకు గురైన ఎస్సీ, ఎస్టీలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు
- పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీకి వినతి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాలలో అగ్ర కులాలు, ఇతర కులాల చేత, కుల వివక్షత, దాడులకు గురైన ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన బాధితులకు ప్రభుత్వం ద్వారా చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని తక్షణమే ఇప్పించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్పీటిసి లంక సదయ్య, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీకి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఇతర కులాల వారు ఎస్సీ, ఎస్టీలను అకారణంగా కొట్టి కులం పేరుతో దూషించిన సంఘటనలలో ఇప్పటి వరకు కొద్ది మందికి మాత్రమే ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారం ఒక్కటి, రెండు విడతలు మాత్రమే చెల్లించారని అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన లేఖలో తెలిపారు. చాలా మందికి మొదటి విడత నష్టపరిహారం కూడా నేటి వరకు రాలేదని, అనేక ఇబ్బందులకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీలకు తక్షణమే ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏప్రిల్ 5న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ పరంగా ఘనంగా నిర్వహించాలని లేఖలో పేర్కొన్నారు. అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహిళా విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు అరికిల్ల రామలక్ష్మి, యువజన సంఘం జిల్లా సలహాదారులు కోటగిరి పాపయ్య, పెద్దపల్లి పట్టణ కమిటీ బాధ్యులు బొంకూరి నవీన్‌బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్, తెలంగాణ రైతు కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరింకల సురేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బొసెల్లి నారాయణ తదితరులున్నారు.

## కౌశిక్ రెడ్డిది మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి కాదు

- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పదవికోసం కోవర్ట్‌గా మారి అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీ అయిన చరిత్ర కౌశిక్ రెడ్డిది అని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్నో సందర్భాలలో వివాదాస్పదమైన వాఖ్యలు మాట్లాడిన కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని నరేందర్ రెడ్డి దుయ్యబట్టారు. స్థాయికి మించి విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎవరి సత్తా ఎంటో తేలిపోతుందని, పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారబోతోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## మంచి నీటికి ఇబ్బందులు లేకుండా చూడండి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం లోయర్ మానేరు డ్యాంలో అడుగంటిన నీటి నిల్వలను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మేయర్ యాదగిరి సునీల్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కరీంనగర్, మానకొండూర్‌తో పాటు నగర చుట్టుపక్కల గ్రామాలకు తాగునీరు అందించే లోయర్ మానేరు డ్యామ్‌లో నీటి నిల్వలు పడిపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. నీటి నిలువలు పడిపోవడంతో నగరంలోని బోరింగులు కూడా పనిచేయడం లేదని, ఇప్పటికే నగరంలో మురికి నీరు సరఫరా అవుతుందని, డ్యామ్‌లో డెడ్ స్టోరేజీకి నీళ్లు చేరుకున్నాయని, బూస్టర్ల ద్వారా నీరు అందించిన సాధ్యపడటం లేదని అన్నారు. మహిళలు బిందెలు పట్టుకొని రోడ్లకై పరిస్థితి తేవద్దని అన్నారు. జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి స్పందించి వెంటనే దిగువకు నీటి సరఫరా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మానేరు డ్యామ్‌లో ఉన్న 5 టీఎంసీల నీళ్లకు మరో 2 టీఎంసీల నీళ్లను ఎస్ఆర్ఎస్ రిజర్వాయర్ నుండి నింపినట్లయితే కరీంనగర్ ప్రజలకు రోజు ఒక గంట నీళ్లు ఇవ్వొచ్చని గంగుల కమలాకర్ వెల్లడించారు.

## రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ ఎంతో దోహదం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో ఆదివారం ఏడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాతవాహన ఉపకులపతి సంకసాల మల్లేశ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రీసెర్చ్ మెథడాలజీ కోర్సులు రీసర్చ్ స్కాలర్లకు ఎంతో దోహదపడతాయని, ఇలాంటి కోర్సులు వారికి దిశా నిర్దేశం చేసి మంచి రీసర్చ్ చేసి సమాజానికి ఉపయోగపడేలాగా వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చన్న బసవయ్య, డైరెక్టర్ డాక్టర్ ఎస్ వి.శ్రీరంగ ప్రసాద్, కోర్సు కో డైరెక్టర్ డాక్టర్ ఇ.మనోహర్, బిజినెస్ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎం.మనోజ్‌కుమార్, కృష్ణకుమార్, డాక్టర్ కే.తిరుపతి, అజీజ్, విజయ్, సావిత్రి, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## ఘనంగా సుదర్శన హోమం

- భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సుదర్శన హోమం నిర్వహించారు. స్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన హోమంను వేద పండితులు శ్రీకాంతచార్యులు మంత్రోచ్చరణల మధ్య హోమం, పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, పూర్ణాహుతి కార్యక్రమాలను జరిపించారు. సాయంత్రం వసంతోత్సవం, చత్ర స్థానార్చన, హోమం, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి నాగరాణి, మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతి రెడ్డి దంపతులతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

